
కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 24, ఆగష్టు 2025 16 పేజీలు





# బారులు తీరిన రైతులు

## యూరియా కోసం పడిగాపులు




తెలంగాణ రాష్ట్రంలో గడిచిన 10 సంవత్సరాల కాలంలో రైతాంగం ఎరువుల కోసం ఎదురుచూసే పరిస్థితులు దాపురించాయని, ఎద్దు ఏడ్చినా ఎవుసం... రైతు ఏడ్చినా రాజ్యం చరిత్రలో వర్ధిల్లిన్నట్లు ఎక్కడ లేదు. అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు పథకాల పైననే దృష్టి పెట్టింది కానీ, అహర్నిశలు మట్టిని పిసికి అందరికి అన్నం పెట్టే రైతన్నలను విస్మరించడంతో యూరియా కష్టాలు వచ్చాయని రైతులు ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త



2వ పేజీలో..



ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు

# పాఠశాలలకు స్వచ్ఛ పురస్కారాలు

సెప్టెంబర్ 30 లోపు రిజిస్ట్రేషన్‌కు గడువు

పరిశీలనకు ప్రత్యేక బృందాలు

2 లో..

ప్రతిచోట పరిశుభ్రత పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎలాంటి వ్యాధులు దరిచేరకుండా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత అవసరం. ప్రభుత్వాలు కూడా పరి శుభ్రతకు ప్రత్యేక నిధులు కేటాయిస్తూ పురస్కారాలను సైతం అందజేస్తుంది. స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ పోటీ పడాలని ఉద్దేశంతో నగదు పురస్కారాలను అందజేస్తూ ప్రోత్సహి స్తుంది. గృహాలతో పాటు దుకాణాలు, విద్యాసంస్థలు, గ్రామాల, పట్టణాల వీధులు పరిశుభ్రంగా ఉండాలి. లేనిపక్షంలో రకరకాల క్రిమి కీటకాలు, దోమలు చేరి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుంది.

కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త

రూ. లక్ష చొప్పున నగదు బహుమతులు

జిల్లా నుండి 8 పాఠశాలలు రాష్ట్ర స్థాయికి ఎంపిక

20 పాఠశాలలను జాతీయస్థాయికి ఎంపిక

ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖ

ప్రశాంత వాతావరణంలో

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు

ఉత్సవాలకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలి

జాతీయ మెగా లోక్ ఆదాలత్ పై ప్రజల్లో అవగాహన కల్పించాలి...

నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



2వ పేజీలో..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ కోటర్స్ లో శనివారం జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.... పెండింగ్ కేసులపై పోలీస్ అధికారులు తీసుకొన్న ప్రత్యేక చోరవతో పెండింగ్ కేసుల్లో పురోగతి సాధించారని అన్నారు.

## యూరియా కోసం పడిగాపులు

# బారులు తీరిన రైతులు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**
తెలంగాణ రాష్ట్రంలో గడిచిన 10 సంవత్సరాల కాలంలో రైతాంగం ఎరువుల కోసం ఎదురుచూసే పరిస్థితులు దాపురించాయని, ఎద్దు ఏడ్చినా ఎవుసం... రైతు ఏడ్చినా రాజ్యం చరిత్రలో వర్ధిల్లిన్నట్లు ఎక్కడ లేదు. అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు పథకాల పైననే దృష్టి పెట్టింది కానీ, అహర్నిశలు మట్టిని పిసికి అందరికి అన్నం పెట్టే రైతన్నలను విస్మరించడంతో యూరియా కష్టాలు వచ్చాయని రైతులు రాష్ట్ర ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాలలోకి వెళితే... కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్ పరిధిలోని సైదాపూర్ మండలం వెన్కెపల్లి వ్యవసాయ సహకార సంఘం ముందు ఉదయం పొద్దుపొడిసే సరికి వందలాది మంది మహిళలు, పురుష రైతులు బారులు తీరారు. దీనితో సహకార సంఘం వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. హుజురాబాద్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్, సైదాపూర్, శంకరపట్నం మండలాల పరిధిలో గత నెల రోజులుగా రైతాంగం యూరియా కోసం ఆయా సహకార సంఘాల ముందు పడిగాపులు కాస్తున్నా రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్న పట్టించుకున్న ప్రజా ప్రతినిధులు కానీ, అధికార యంత్రాంగం గానీ లేరని రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరుగుతున్నారు. హుజురాబాద్ పరిధిలో ఈ ఖరీఫ్ సీజన్ లో వర్షాలు ఆలస్యంగా కురవడంతో వందలాది గ్రామాలలో రైతులు వరినాట్లు కేవలం 50 నుండి 60 శాతం వరకు మాత్రమే వేశారు. డివిజన్ లోని మేజర్ గ్రామపంచాయతీ అయిన చెల్పూర్ గ్రామంలో 2500 ఎకరాల విస్తీర్ణం ఉండగా 1500 ఎకరాలు ఉండగా చెరువులలోకి ఆలస్యంగా నీరు రావడం వల్ల వరి నార్లు ముదిరిపోవడం వల్ల రైతులు నాట్లు వేయలేకపోయారు. అంతంతా మాత్రంగా వేసిన వరి నాట్ల, పత్తి, మొక్కజొన్న, మిరప, కంది లాంటి పంటలకు కనీసం వేయడానికి యూరియా, డిఏపి లాంటి ఎరువులు రైతులకు అందుబాటులోకి దొరకకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా కోసం వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులను రైతాంగం ప్రశ్నిస్తే వ్యవసాయ అధికారులు కుంటిసాకులు చెబుతూ కాలం వెల్లబుచ్చుతున్నారు. జిల్లాలో అటు రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రతిపక్ష పార్టీలు అయిన బిఆర్ఎస్, బిజెపి పార్టీలు రైతులకు సరిపడా ఎరువులు సరఫరా చేయలేకపోతున్నారని, ఇది ప్రభుత్వ అసమర్ధత అని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తు ఉంటే తెలంగాణ ప్రభుత్వం ఎరువులు రాష్ట్రానికి సరిపడా సరఫరా చేయావలసిన బాధ్యత కేంద్ర బిజెపి ప్రభుత్వానిది అని తెలంగాణ



ప్రభుత్వం ఆరోపిస్తుంది. రైతులకు ఏర్పడ్డ ఎరువుల సంక్షోభంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరి పై ఒకరు ఆరోపణలు నెట్టేసుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాల తీరును రైతాంగం సమర్ధించడం లేదు. ఆపరేషన్ సింధూర్ సమయంలో ఏర్పడ్డ ఉద్రిక్త పరిస్థితుల నడుమ చైనా నుండి మన దేశానికి 52 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా అనేక కారణాల వల్ల సకాలంలో రాలేకపోయిందని కేంద్రం యూరియా కొరత పై దాటవేస్తు వస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నడుమ ఇక్కడ ఖరీఫ్ సీజన్ లో రైతాంగం వేసిన పంటలు ఎరువులు లేక పంటల్లో పెరుగుదల లేక పంటలు ఎరుపెక్కి పోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### వచ్చిన ఎరువులు 450 బస్తాలు...
### క్యూ లైన్ లో ఉన్నది 1100 మంది....

పాలక ప్రభుత్వాల తీరు వల్ల రైతాంగం అనేక విధాలుగా ఎరువుల కోసం పడరాని పాట్లు పడుతుంటే సహకార సంఘాలలో అరకొర వచ్చిన ఎరువులతో రైతులు కాలం వెల్లబుచ్చుతున్నారు. అందులో భాగంగానే శుక్రవారం రాత్రి వెన్కెపల్లి వ్యవసాయ సహకార సంఘానికి 450 యూరియా బస్తాలు రాగా సుమారు 1000 నుండి 1100 మంది రైతులు సొసైటి ముందు బస్తాల కోసం బారులు తీరారు. క్యూ లైన్ లో నిలబడ్డ రైతులకు ఒక్కొక్క రైతుకు ఒక్కొక్క యూరియా బస్తా ఇవ్వడంతో సగం మంది రైతులకు కూడా ఆ ఒక్క యూరియా బస్తా దొరకలేదు. దీనితో యూరియా బస్తాలు దొరకని రైతులు ప్రభుత్వాన్ని శాపనార్ధాలు పెడుతూ ఇండ్లకు తిరిగి వెళ్ళిపోయారు. అంతకు ముందే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సైదాపూర్ పోలీసులు సహకార సంఘం గట్టి పోలీస్ భద్రతా ను ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సరిపడా యూరియా చేయకపోతే రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో రైతులు పడుతున్నా ఇబ్బందుల కంటే రాజకీయ పార్టీల నేతలు ఇంతకంటే ఎక్కువ ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం పొంచి ఉంది.

# పాఠశాలలకు స్వచ్ఛ పురస్కారాలు

**ప్రభాతవార్త,కరీంనగరన టౌన్ :**
ప్రతిచోట పరిశుభ్రత పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎలాంటి వ్యాధులు దరిచేరకుండా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత అవసరం. ప్రభుత్వాలు కూడా పరిశుభ్రతకు ప్రత్యేక నిధులు కేటాయిస్తూ పురస్కారాలను సైతం అందజేస్తుంది. స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ పోటీ పడాలని ఉద్దేశంతో నగదు పురస్కారాలను అందజేస్తూ ప్రోత్సహిస్తుంది. గృహాలతో పాటు దుకాణాలు, విద్యాసంస్థలు, గ్రామాల, పట్టణాల వీధులు పరిశుభ్రంగా ఉండాలి. లేనిపక్షంలో రకరకాల క్రిమి కీటకాలు, దోమలు చేరి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛతను ప్రోత్సహించేందుకుగాను నగదు పురస్కారాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వము నిర్ణయించింది. స్వచ్ఛతలో ప్రథమ స్థాయిలో నిలిచిన పాఠశాలలకు నగదు పురస్కారాలను అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వము కార్యాచరణ రూపొందించి ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో అధికారులు పాఠశాలల ఎంపికకు చర్యలు తీసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో స్వచ్ఛతను క్షేత్రస్థాయిలో పరిశీలించి నగదు పురస్కారాలకు ఎంపిక చేయనున్నారు. పాఠశాలల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తారు. సెప్టెంబర్ 30 వరకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు గడువు నిర్ణయించారు. ఎంపికైన పాఠశాలలకు లక్ష రూపాయల చొప్పున నగదు బహుమతిని అందజేస్తారు. స్వచ్ఛ ఏవమ్ హరిత విద్యాలయ రేటింగ్ పేరుతో కేంద్ర ప్రభుత్వము నిర్వహిస్తున్న పురస్కారాలకు 2025-26 విద్యా సంవత్సరానికి పాఠశాలలు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు విద్యాశాఖ దరఖాస్తులు కోరుతుంది. స్వచ్ఛ పాఠశాలల ఎంపిక కై నాలుగు ప్రధాన అంశాలను పరిగణలోకి తీసుకొని రేటింగ్ ఇస్తారు. ఆన్ లైన్ లో వివరాలను నమోదు చేసిన అనంతరం క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తారు. ఈ మేరకు ప్రత్యేక బృందాలను నియమించి పంపుతారు. సదరు బృంద సభ్యులు క్షేత్రస్థాయిలో పాఠశాలలను పరిశీలిస్తారు. స్వచ్ఛత విషయంలో మార్కులు నిర్ణయించి రేటింగ్ ఇస్తారు. ఒక్కొక్క జిల్లా నుంచి ఎనిమిది పాఠశాలలను రాష్ట్రస్థాయి పరిశీలనకు ఎంపిక చేసి పంపుతారు. ఆ తర్వాత రాష్ట్రస్థాయిలో పరిశీలన చేసి 5 స్టార్ రేటింగులు సాధించిన 20 పాఠశాలలను జాతీయ స్థాయికి ఎంపిక చేస్తారు. జాతీయ స్థాయిలో ఎంపికైన పాఠశాలలకు లక్ష రూపాయలు చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తారు. ఈ మేరకు విద్యాశాఖ జిల్లా, మండల విద్యాశాఖ అధికారులకు ప్రధానోపాధ్యా యులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో కార్యాచరణ అమలుకు చర్యలు తీసుకుంటున్నారు. ఆయా పాఠశాలల్లో ఉన్న అంశాలను నమోదు చేయడంతో పాటు సౌకర్యాలకు సంబంధించి ఫోటోలను కూడా ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలి. 60 ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేసి ఫోటోలను అప్లోడ్ చేయాలి. నాణ్యమైన మధ్యాహ్న భోజనం, పరిసరాల పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, ఇంకుడు గుంతలు, మూత్రశాలలు, పచ్చదనం తదితర అంశాలకు సంబంధించి 60 ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేయాల్సి ఉంటుంది. 125 మార్కులు కేటాయించారు. 90 శాతానికి పైగా మార్కులు సాధించిన పాఠశాలలకు 5 స్టార్ రేటింగు ఇస్తారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల ఆసక్తి మేరకు దరఖాస్తులు చేసుకుంటే స్వచ్ఛతను పాటిస్తే నగదు ప్రోత్సాహక బహుమతులను పొందే అవకాశం ఉంటుంది. ప్రోత్సాహక బహుమతులకు సంబంధించిన పైకం పాఠశాలల అభివృద్ధికి ఉపయోగించుకోవచ్చు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాఠశాలల్లో చదువుకుంటున్న నేపద్యంలో స్వచ్ఛత పాటించాల్సిన అవసరం ఉంది. లేనిపక్షంలో ప్రజల నుండి, తల్లిదండ్రులు, విద్యార్థుల నుండి విమర్శలు వచ్చే అవకాశాలు ఉంటాయి. ఎప్పటికప్పుడు మరుగుదొడ్లు, పాఠశాలల పరిసరాలు, తరగతి గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. మధ్యాహ్నం భోజనం అమలతో పాటు పలు పథకాల కింద పాఠశాలల్లో సౌకర్యాలను కల్పిస్తుంది. స్వచ్ఛత విషయంలో కూడా చర్యలు తీసుకుంటుంది. శిథిలావస్థలో ఉన్న భవనాల మరమ్మతులకు నిధులు కేటాయించడము సౌకర్యాలు కల్పించడం పై ఫోకస్ పెట్టింది. నాణ్యమైన విద్యాబోధన జరిపించేలా ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తూ నూతన బోధన పద్ధతులపై అవగాహన కల్పిస్తుంది. ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన చేస్తున్న నేపద్యంలో విద్యార్థుల సంఖ్య పెరిగింది. దీంతో విద్యార్థుల సంఖ్య కనుగుణంగా ఉపాధ్యాయులను నియమించింది. విద్యార్థులు నష్టపోకుండా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేలా అడుగులు వేస్తుంది.



## ప్రశాంత వాతావరణంలో

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు

### ఉత్సవాలకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలి
### జాతీయ మెగా లోక్ ఆధాలత్ పై ప్రజల్లో అవగాహన కల్పించాలి...
### నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ కోటర్స్ లో శనివారం జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.... పెండింగ్ కేసులపై పోలీస్ అధికారులు తీసుకొన్న ప్రత్యేక చోరవతో పెండింగ్ కేసుల్లో పురోగతి సాధించారని అన్నారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. అవసమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు.దొంగతనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను, నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి అని సూచించారు.ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో కలిసి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు సూచి బోర్డ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. గతంలో తీసుకున్న చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు చాలా వరకు నివారించగలిగామని అన్నారు. సెప్టెంబర్ 13 న జరిగే జాతీయ మెగా లోక్ ఆధాలత్ ని ప్రజలు సద్వినియోగం చేసుకునేల అవగాహన కల్పించాలని,గుర్తించిన పెండింగ్ కేసులల్లో అన్ని పరిష్కరం అయ్యే విధంగా ప్రతి అధికారి కృషి చేయలని సూచించారు.గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలి.ఈ నెల 27 వ తేదీన ప్రారంభంకానున్న నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన వేడుకలను ప్రజలు శాంతియుతంగా, ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు.డయల్ 100 కు వచ్చే కాల్స్ ను ప్రత్యేక శ్రద్ధతో పరిగణించాలన్నారు.సీసీటీవీలపై దృష్టి సారించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న గణేష్ మండపం నిర్వాహకుల కమిటీ వివరాలు తీసుకోవాలని సూచించారు.వినాయక మండపాల దగ్గర ఎటువంటి సమస్యలు, ఘర్షణలు లేకుండా చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక ప్రాంతాలు వుంటే బందోబస్తును పెంచాలని సూచించారు. అవసరమైన ప్రదేశాల్లో ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేయాలన్నారు. గణేష్ శోభయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పటిష్టమైన పోలీసులతో బందోబస్తు, నిమజ్జనోత్సవానికి అవసరమైన స్విమర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుపై సంబంధిత శాఖల సమన్వయతో నిమజ్జనాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.డి.జె లకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదు. సోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేక నిఘాగణేష్ మండపాల వద్ద,శోభాయాత్రలో నిబంధనలు విరుద్ధంగా డి.జె లు,అధిక శబ్దాలు చేసే సౌండ్ సిస్టంల పై పూర్తి స్థాయిలో నిషేధం ఉందని,నిబంధనలు విరుద్ధంగా ఏర్పాటు చేస్తే డి.జె యజమానులతో పాటు మండపాల నిర్వహకులపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని, ప్రజా జీవనానికి భంగం కలిగిస్తూ తరచూ గొడవలకు పాల్పడే వారిని సంబంధిత తాసిల్దార్ల ముందు బైండోవర్ చేయాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై,వాస్తవాలను తెలుసుకోకుండా అట్టి పోస్టులను ఫార్వర్డ్ చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సూచించారు. ఈ యొక్క సమావేశంలో డిఎస్పీలు వెంకట రమణ, రఘు చంధర్, రాములు,వెంకట రమణ మరియు డి సి ఆర్ బి ఎస్బిఐ టికోర్, సిసిఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీఖాన్,రఫీక్ ఖాన్, శ్రీనివాస్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు,కిరణ్ కుమార్ ,వేణు మరియు సి.ఐ లు,సుధాకర్ , కరుణాకర్ ,రామ్ నరసింహారెడ్డి,సురేష్ , అనిల్ కుమార్ మరియు ఎస్.ఐ లు, డి సి ఆర్ బి ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వేతనం ఇవ్వాలి

**-అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి డిమాండ్**

**-కలెక్టరేట్ ముందు అంగన్వాడీల ధర్నా**





**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అంగన్వాడీ సంఘ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిస్వరీ పేర్కొన్నారు జగిత్యాల జిల్లాలోని అంగన్వాడీ టీచర్ల, ఆయాల సాంకేతిక స్థానిక సమస్యలతో పాటు ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ స్తు శనివారం తెలంగాణ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ అసోసియేషన్, ఏఐటియుసి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు రెండు గంటలపాటు ధర్నా నిర్వహించి కలెక్టర్ కార్యాలయంలో ఏవో కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు న్యాయమైన ఫోన్లు ఇవ్వకపోవడం వలన అంగన్వాడి లబ్ధిదారులకు ఎఫ్ ఆర్ ఎస్ లో ఫేస్ క్యాప్చర్ కావటం లేదని, తల్లులకు ఫీడింగ్ ఇచ్చినా యాప్ లో ఆఫ్ సెంట్ పడుతుందని వాపోయారు. ఎఫ్ ఆర్ ఎస్ అవ్వకపోవడం వలన టార్గెట్ పూర్తి కావడం లేదని అధికారులు మాపై ఒత్తిడి పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాలికలను నాలుగవ సంవత్సరం నుండి ప్రాథమిక పాఠశాలలలో చేర్పించాలని ఆదేశాలు ఇచ్చారని అయితే అంగన్వాడి కేంద్రంలో జీరో నుండి మూడు సంవత్సరాల వరకు అంగన్వాడీల నుండి పియస్సార్ 3 నుండి 6 సంవత్సరాల వరకు అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ ఉండాలన్నారు. నాలుగో సంవత్సరంలో ప్రాథమిక పాఠశాలలో చేర్చితే అంగన్వాడి కేంద్రాల పరిస్థితి ప్రశ్నార్థకమవుతుందని చెబుతూ అంగన్వాడి కేంద్రాల మనుగడ కొనసాగించడానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. అంగన్వాడి లబ్ధిదారులని కేవైసీ చేయాలని అంటున్నారని, చాలామంది ఆధార్ ఫోన్ లింక్ లేనందున ఈ కేవైసీ కావడంలేదని ముఖ్యంగా ఓటిపితో ఇటీవల అనేక ఆన్లైన్లో మోసాలు జరుగుతున్నాయని, అందువల్ల ఓటిపి చెప్పడానికి లబ్ధిదారులు సుముఖత వ్యక్త చేయడం లేదన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 18 వేల వేతనం అమలు చేయాలని, వేతనాలు నెల మొదటి వారంలో చెల్లించాలని, అంగన్వాడీ టీచర్లు, ఆయాల ఖాళీ పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని, రిటర్మెంట్ బెనిఫిట్ బకాయిలు చెల్లించాలని, కేంద్రం అద్దెలు, ఆరోగ్య లక్ష్మి బిల్లులు, అడ్వాన్సులు ఇవ్వాలని, లేదా నెలల చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ కార్యాలయాలు అర్హులైన అంగన్వాడీ టీచర్ల తో భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు టేకుమల్ల సమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ భాగ్యలక్ష్మి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు ఉపాధ్యక్షులు మునుగోరి హనుమంతు ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రం కార్యదర్శులు వెన్న మహేష్ లతోపాటు సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి వెన్న సురేష్ నేతలు కిరణ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు తదుపరి కలెక్టర్ కార్యాలయం ముందు ఏవో డిమాండ్ల పత్రం తీసుకున్నారు.

**సురవరం మృతికి నివాళులు**

సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, నల్గొండ మాజీ లోకసభ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కార్మిక వర్గానికి ప్రజలకు చేసిన సేవలు కొనియాడారు. ఆయన మృతి కమ్యూనిస్టు పార్టీకి, కార్మిక వర్గానికి వామపక్ష ఉద్యమానికి తీరనిలోటనినాయకులు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# నేరాలు-దారుణాలు

## స్వగ్రామానికి చేరిన గల్ఫ్ కార్మికుని మృతదేహం

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**



వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి గ్రామానికి చెందిన దండుగుల రాజయ్య ఉపాధి కోసం సౌదీ అరేబియాలో గల్ఫ్ కార్మికుడిగా గత 7 సంవత్సరాలుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ క్రమంలో హఠాత్తుగా హార్ట్ ఎటాక్ రావడంతో 20 రోజుల క్రితం గల్ఫ్‌లో మరణించాడు. శనివారం రోజున రాజయ్య మృతదేహం స్వగ్రామానికి చేరుకోవడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయిరాజయ్య నిరుపేద కుటుంబానికి చెందినవాడని, ప్రభుత్వం లేదా దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని వడ్డెర యూత్ సభ్యులు విజ్ఞప్తి చేశారు..

## జీవితంపై విరక్తితో వృద్ధుడి ఆత్మహత్య

**ఎండపల్లి, ప్రభాతవార్త:**



జీవితం పై విరక్తి చెంది వృద్ధుడు అత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని కొండాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. వెల్గటూర్ ఎస్సై ఉమాసాగర్ కథనం మేరకు మృతుడు ఇప్పల రాజయ్య (61)గత కొంత కాలంగా అనారోగ్యం తో బాధపడుతున్నాడు. ఎన్ని మందులు వాడినా ఫలితం లేకపోవడం, వృద్ధాప్యంతో మదన పడేవాడనీ, శనివారం ఉదయం భార్యతో కలిసి పొలం పనులకు వెళ్లిన అతను భార్య పని చేస్తున్న సమయంలో తనకున్న వ్యాధులతో సతమతమవుతూ మృతుడు జీవితంపై విరక్తి చెంది తన లుంగీతో అక్కడే ఉన్న టేకు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మ హత్య కు పాల్పడ్డారని ఎస్సై తెలిపారు. మృతుని భార్య ఇప్పల పెద్ది రాజమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉమా సాగర్ తెలిపారు.

## ట్రాక్టర్ పైనుండి పడి యువకుడి మృతి

**మెట్ పల్లి, ప్రభాతవార్త:**



మండలంలోని ఆత్మనగర్‌కు చెందిన నర్ర శేఖర్(27)అనే యువకుడు వేగంగా వెళుతున్న ట్రాక్టర్‌పై నుండి పడి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మండలంలోని దొంగల మర్రి వద్ద శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే..ఎస్.ఐ కిరణ్‌కుమార్ కథనం ప్రకారం.. ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ ను దాండ్ల రవి అతివేగంగా నిరక్ష్యంగా, ఆత్మకూర్ నుండి బండలింగపూర్ వైపు వెళుతుండగా.. దొంగలమర్రి వద్దకు చేరుకున్నప్పుడు, డ్రైవర్ స్పీడ్ బ్రేకర్ చూసుకోకుండా ట్రాక్టర్‌ను నిరక్ష్యంగా నడపడం వలన ట్రాక్టర్ పైనుండి శేఖర్ ఎగిరి కింద పడి ట్రాక్టర్ వెనుక చక్రాలు క్రింద పడి ఛాతీ, తొడల మీద నుండి వెళ్ళడం వలన అక్కడికక్కడే మృతిచెందాడని పేర్కొన్నారు. మృతుని కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు రవి, శ్రీనివాస్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

# రైతులకు వ్యవసాయ సమాచార మూలాలపై అవగాహన

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ కొడిమ్యాలతో కలిసి మండలంలోని రామకిష్టాపూర్ గ్రామంలో రైతులకు వ్యవసాయ సమాచార మూలాలు వాటి వినియోగం పై అవగాహన కార్యక్రమం రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. కె. మదన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, విత్తనాల నిల్వ విధానాలు, ఎరువుల వినియోగం, పంట సంరక్షణ, మార్కెట్ ధరలు, వాతావరణ అంచనాలు వంటి అంశాలపై సమగ్ర సమాచారాన్ని తెలుసుకొని ఉపయోగించుకోవాలి అని సూచించారు. డా. ఎం. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ పంటల్లో చీడపీడల యాజమాన్యం గురించి వివరించారు. డా. బి. హరికృష్ణ కోఆర్డినేటర్, రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ వారు వరిలో ఎరువుల యాజమాన్యం గురించి మాట్లాడుతూ గరిష్ట పిలక దశ మరియు వెన్ను దశలో నానో యూరియాను 2-3 మి.లీ. లీటరు నీటిలో కలిపి వాడుకోవచ్చని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి శ్రీమతి జ్యోతి మాట్లాడుతూ యూరియాను తగిన మోతాదులో మాత్రమే వాడాలని, సంప్రదాయ యూరియాపై మాత్రమే ఆధారపడకుండా నానో యూరియాను రెండో దఫాలో వాడుకోవాలని దీని వలన ఖర్చు తగ్గి అధిక దిగుబడులు వస్తాయని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్, వ్యవసాయ కళాశాల విద్యార్థినిలు స్నేహలత, ప్రణీత, శృతి, హరిణి, శ్రావణి, దీప్తి, రైతులు పాల్గొన్నారు.



# సేంద్రీయ పద్ధతులతో వ్యవసాయం చేయాలి

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



చిన్న సన్న కారు రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ పద్ధతులతో వ్యవసాయం చేయాలని పండించిన పంటను గిట్టుబాటు ధరకు విక్రయించాలని జగిత్యాల జిల్లా డిఆర్డిఓ పిడి రఘువరన్ సూచించారు. శనివారం రోజున జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో శ్రీ దుర్గా మండల సమాఖ్య కార్యాలయంలో వ్యవసాయ ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం ఆరవ వార్షికోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రైతు ఉత్పత్తిదారుల పాలకవర్గం రైతులు ఎరువులు వాడకంపై తగిన పద్ధతులు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం మల్లేశం, ఫామ్ హుస్సేన్, మేనేజర్ శ్రీధర్, సీసీలు వీరకుమార్, మంగ, స్వరూప, అధ్యక్షురాలు పద్మ, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



మానకొండూరు ఎమ్మెల్యే డా॥కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు రాజేశం మరణించగా వారి చిత్ర పటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను కరీంనగర్ ఎమ్మెల్యే నివాసం లో కలిసి పరామర్శించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ వెంట నాయకులు నవీన్ రావు, కరీంనగర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూతురే కొడుకై....తండ్రి చితికి నిప్పు

**మంగళపల్లిలో విషాదం**

**ప్రభాతవార్త కొనరావుపేట:**



కూతురే కొడుకై ...కన్నతండ్రి చితికి నిప్పు పెట్టిన విషాద ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మంగళపల్లిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామానికి చెందిన సాసాల రాజు (38) స్థానికంగా అసిస్టెంట్ హెల్పర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో అనారోగ్యం పాలై శుక్రవారం రాత్రి మృతి చెందాడు. మృతునికి భార్య లత, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కొడుకులు లేకపోవడంతో పెద్ద కూతురు అశ్విత తండ్రి చితికి నిప్పు పెట్టిన సంఘటన చూసి గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# కోరుట్ల వార్త



## పిఆర్బిఎం జూనియర్ కళాశాల స్వాగతోత్సవ తరంగ్ 2025 వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :




కోరుట్ల పట్టణంలోని పిఆర్బిఎం జూనియర్ కళాశాల సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు అంగరంగ వైభవంగా స్వాగతోత్సవ కార్యక్రమం తరంగ్ 2025 పిబి గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థు లందరూ క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ తల్లిదండ్రులందరి కలలను సాకారం చేయాలని కోరారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు, డ్రగ్స్ కి దూరంగా ఉండాలని కళాశాలకు వస్తూ ఉన్నతమైన ఫలితాలను సాధించా లని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా ప్రెసిడెంట్ ఎంఏ బారీ, ట్రస్మా సెక్రెటరీ జి వెంకటేష్ కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్, ట్రస్మా ట్రెజరర్ దీపక్, ప్రగతి స్కూల్ కరస్పాండెంట్, లిటిల్ ఫ్లవర్ కరస్పాండెంట్ టి. సత్యనారాయణ, అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణాల పరిశీలన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎంపీడీవో ఓదెల రామకృష్ణ తనిఖీలు నిర్వహించారు. బేస్మెంట్ పూర్తయిన లబ్ధిదారులకు వాలింగ్ లేబర్లోకి తేవాలని సూచించారు. ఇప్పటివరకు మండలం లోని 59 మంది కి బేస్మెంట్ లెవల్లో లక్ష రూపాయల చొప్పున వారి ఖాతాలో జమ చేయబడ్డాయని తెలిపారు. అనంతరం ప్రాథమిక పాఠశాల ఆవరణలో 5 లక్షల రూపాయల అంచనా వ్యయంతో కిచెన్ షెడ్ నిర్మా ణాన్ని పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్ ను పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సరిత, సిబ్బంది పాల్గొన్నారు.

## సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే "ఉల్లాస్" లక్ష్యం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు" ఉల్లాస్( నవ భారత అక్షరాస్యత కార్యక్రమం) పై కోరుట్ల మండలంలోని 15 గ్రామాలకు చెందిన



ఉపాధ్యాయులు, గ్రామైక్య సంఘం సహాయకులకు (జువీతి)లతో శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి వి.రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో పనిచేస్తుందని సమాజంలోని అందరికీ జీవితకాల అభ్యాసాన్ని అందించడం, 15 ఏళ్ల అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారికి ప్రాథమిక అక్షరాస్యత,సంఖ్యా నైపుణ్యాలను అందించడంపై దృష్టి పెడు తుందన్నారు. ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య అవగాహన వంటి కీలకమైన జీవిత నైపుణ్యాలను అందిస్తుందని, పాఠశాల విద్యను కోల్పోయిన లేదా నిరక్షరాస్యులైన పెద్దలను అంతకంటే ఎక్కువ వయస్సు గలవారు 2027 సంవత్సరం నాటికి 100!! అక్షరాస్యత లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు.ఉల్లాస్ మొబైల్ యాప్ లో అభ్యాసకుల పురోగతిని అంచనా వేయడానికి ఫ్లనాట్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్మెంట్ టెస్ట్) వంటి మూల్యాంకనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి కె.మహేష్, మండల విద్యాధికారి గంగుల నరేశం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వి.గంగాధర్, రిసోర్స్ పర్సన్స్ అందె శివప్రసాద్, అంకం దామోదర్,అన్నం మహేష్, వి.ఓ.ఏ లు, సి.ఆర్.పిలు పి.గంగాధర్, దేవేందర్, సత్యనారాయణ, జ్యోతి, మన్విత పాల్గొన్నారు.

## టెక్స్ టైల్ వ్యాపారులను మోసం చేసిన తమిళనాడు వాసి

గంగాధర,ప్రభాత వార్త:

గంగాధర మండలం ఘర్షకుర్తి గ్రామానికి చెందిన మిట్టపెల్లి రాజేశం చీరల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతని ఇంట్లో అద్దెకు ఉంటూ వ్యాపారం చూసుకుంటున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన వినోత్ రాజ్‌తో పరిచయం ఏర్పడింది. మొదట్లో రాజేశం, వినోత్‌కు చీరలు ఇచ్చి డబ్బులు తీసుకునేవాడు.కొంతకాలానికే వినోత్ రాజ్ తనపై నమ్మకం పెంచుకొని రాజేశం మరియు గ్రామానికి చెందిన ఇతరుల వద్ద నుండి మొత్తం రూ.70,27,800/ విలువైన టెక్స్టైల్ దుస్తులు వ్యాపార నిమిత్తం తీసుకున్నాడు. అయితే, బాకీ డబ్బులు చెల్లించకుండా ఎస్కేప్ అయినట్లు సమాచారం తెలిసింది.ఈ విషయం పై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, గంగాధర ఎస్ఐ బి. వంశీ కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎస్జీఎఫ్ క్రీడల నిర్వాహణ సమావేశం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేశం ఆధ్వర్యంలో ఎస్జీఎఫ్ క్రీడలను కోరుట్ల మండలంలో నిర్వహణ గురించి పీడీ, పీఈటీ లతో సమావేశం జరిగింది. మండలంలో నిర్వహించే పోటీల గురించి తేదీలను నిర్ణయించడం జరిగిందని, సెప్టెంబర్ 9న అండర్/14, అండర్/17 బాలికలకు కబడ్డీ, ఖోఖో , వాలీబాల్ పోటీలను, 10న అండర్/14, అండర్ 17 బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు, 11న బాలికలు, బాలురకు అథ్లెటిక్స్ పోటీలు అన్ని విభాగాల ఉంటాయన్నారు. ఈ పోటీలను స్థానిక జూనియర్ కాలేజ్ గ్రౌండ్లో నిర్వహించడం జరుగుతుందని, వివరాలపై మండల ఎస్జీఎఫ్ కన్వీనర్ అశోక్, విజయ్ కుమార్ సంప్రదించాలని ప్రకటనలో తెలిపారు.

## వయోజన విద్యపై మహిళా సంఘాల తో అవగాహన సదస్సు

మేడిపల్లి, ప్రభాతవార్త



మండల కేంద్రంలో వయోజన విద్య ఉల్లాస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల వివోఏలు, ప్రతి గ్రామం నుండి ఒక ఉపాధ్యాయుడు పాల్గొనగా, 25 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులను గుర్తించి ప్రతి ఎనిమిది నుండి పదిమందికి ఒక వాలంటీర్ను నియమించి అక్షరాస్యులుగా మార్చడం జరుగుతుందన్నారు. నిరక్షరాస్యులకు బోధన కార్యక్రమాలు ముఖ్యంగా ప్రాథమిక అక్షరాస్యత కీలకమైన జీవన నైపుణ్యాలు ప్రాథమిక విద్య వృత్తి నైపుణ్యాలు నిరంతర విద్య వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల ఎంపీడీవో ఆర్ పద్మావతి, ఏపీఎం శంకర్ ,మండల విద్యాధికారి ఆకుల లక్ష్మీనరసయ్య, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అబ్దుల్ అహ్మద్, రిసోర్స్ పర్సన్స్, ది గోవర్ధన్ , సురేందర్ ,సిఆర్పిఎస్ చంద్రశేఖర్ ,రాధా,ఎంఐఎస్ రమేష్ ,సిసిఒ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు శ్రీధర్

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** ఈనెల 31న హైదరాబాద్ లోని సరూర్ నగర్ స్టేడియంలో జరగనున్న రాష్ట్ర స్థాయి సీనియర్ యోగా పోటీలకు హుజురాబాద్ కు చెందిన చల్లూరి శ్రీధర్ ఎంపికయ్యారు. ఇటీవల కరీంనగర్ లో జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. యోగా ట్రైనర్ గా పని చేసే శ్రీధర్ ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## త్రిశక్తి మాతకు అమ్మవారికి 108 నైవేద్యాలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ గల గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ ఆలయంలో శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి 108 నైవేద్యాలతో అమ్మవారికి సమర్పించారు. ఈ సంద ర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ చివరి శ్రావణ శుక్రవారం మహిళలకు పవిత్రమైన రోజు మహిళలు 108 నైవేద్యాలతో అమ్మవారికి సమర్పించి, వారి కోరికలను తీర్చమని వేడుకున్నారు. శ్రావణమాసం మహిళలకు అతి పవిత్రమైన మాసంగా పిలవబడుతుందని, అందులో భాగంగానే శ్రావణమాసం చివరి శుక్రవారం ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అదువాల ప్రభాకర్, గజ్జల శంకర్, గాజుల రమేష్, చింతకింది సత్యనారాయణ, కరెంట్ విజయ్, ముల్క గంగాధర్, కార్తీక్, అర్చకులు శివ, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఎస్ రాములు జన్మదిన వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :




తెలంగాణ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కి నిరంతరం కృషి చేసిన మహనీయులు బి ఎస్ రాములు అని బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ అన్నారు. శనివారం రోజున జగిత్యాల పట్టణము లోని ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ పి జీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బి సి కమిషన్ మొట్ట మొదటి చైర్మన్ బి ఎస్ రాములు జన్మదినం పురస్కరించుకొని బి సి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం గోపికృష్ణ మాట్లాడుతూ రాములు జన్మదినం లో మేము పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తూ రాములు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని, బి సి ల స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ల సాధనకై తమ వంతుగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ , పి జీ కళాశాలల సంయుక్త ప్రిన్సిపాల్ అశోక్ బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్, బి సి యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ చింతకుంట చెరువు వద్ద శనివారం నిజామాబాద్ రోడ్డు నుండి చాకలి ఐలమ్మ విగ్రహం వరకు 15 లక్షలు సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అనంతరం శ్రీ మడేలేశ్వరాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారిని సత్కరించిన రజక సంఘం కార్యవర్గ సభ్యులు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా జగిత్యాల పట్టణ అభివృద్ధి .ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ లలో నిర్మాణాలు చేపట్టారాదు.అవి ఎన్నో ఏళ్లుగా ఉన్న చట్టాలు.గతంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల అనుమతి లేకుండా నిర్మాణాలు జరుగుతాయి.మోతే చెరువు శుద్దికి 3.5 కోట్లు,కండ్లపల్లి చెరువు శుద్దికి 3.5 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి... 6 కోట్ల తో అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ నిర్మాణం దాదాపు పూర్తి అయింది.5 కోట్ల తో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణం లో ఉంది.బీట్ బజార్ లో వెజ్ నా వెజ్ మార్కెట్ వచ్చే వారం ప్రారంభోత్సవం కానుంది.గాంధీనగర్ లో రోడ్డు ప్రమాదాలు నివారణ కు కేంద్ర ప్రభుత్వం ద్వారా 18 కోట్ల తో 4వరుసల బ్లాక్ స్పాట్ రోడ్డు వేయటం జరిగింది.ప్రతి ఒక్కరి వారి మతాన్ని ప్రేమిస్తూ ఇతర మతాలను గౌరవించాలి..పట్టణం పరిసరాలు కలపడం తో పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతుంది ప్రజలు లే అవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలి అన్నారు.కాంట్రాక్టర్ లు పనులు నాణ్యతతో చేయాలి...పనులు చేయని కాంట్రాక్టర్ లకు నోటీస్ లు ఇవ్వాలి.జగిత్యాల పట్టణ అభివృద్ధి ప్రధాన లక్ష్యం.ఈ కార్యక్రమంలో నాయకులు గోలి శ్రీనివాస్, బాలే శంకర్, సమీండ్ల శ్రీనివాస్,పంబల రామ్ కుమార్,పద్మావతి పవన్ ,కుసరి అనిల్,డిష్ జగన్, జంబర్తి రాజ్ కుమార్, బోడ్ల జగదీష్,రామ్మోహన్ రావు,చందా పృథ్వీ,కూతురు రాజేష్, దుమాల రాజ్ కుమార్,కొలగాని సత్యం,కోరే గంగమల్లు, జంబర్తి శంకర్,శరత్ రావు,పెద్దింటి రాజు,అహమ్మద్,గట్టు రాజు,ప్రవీణ్ రావు,పుల్ల మల్లయ్య,వెంకన్న,గౌస్,నక్క గంగాధర్, క్రాంతి,శ్రీనివాస్,రజక సంఘం అధ్యక్షుడు రవి,ఉప అధ్యక్షులు రమేష్,కోశాధికారి చుక్క మహేష్లు శ్రీనివాస్, ఏ ఈ శరన్, టీపీ బీవో శ్రీకర్, టిఎంసి రజిత,నాయకులు,అధికారులు,మహిళలు పాల్గొన్నారు.

## అప్రమత్తతే... వినాయకుని రక్ష

### ఊరేగింపులు శోభాయాత్రలో విద్యుత్ పట్ల జాగ్రత్త

పెగడపల్లి, ప్రభాతవార్త:



త్వరలోనే వినాయక చవితి రానుంది. నవరాత్రి ఉత్సవాల్లో ప్రతిష్టించి పూజించేందుకు నిలువెత్తు విగ్రహాలను ఎంపిక చేసుకుంటారు. ఆ విగ్రహాలను ఉత్సవ మండపాల వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్తారు. శోభాయాత్రలో ఆజాగ్రత్తల కారణంగా విద్యుత్ ప్రమాదాలకు ఆస్కారం ఉంది. ఉత్సవ కమిటీలు అప్రమత్తంగా వ్యవహరిస్తే అదే రక్షగా నిలుస్తుంది.

#### విగ్రహాల తరలింపులో జాగ్రత్తలు

విగ్రహాలను ఉత్సవ మండపాలకు ర్యాలీగా చేర్చే క్రమంలో ముందుగా రూట్ మ్యాప్ నిర్ణయించు కోవాలి. విద్యుత్ తీగల నుంచి కనీసం మూడు అడుగులకు పైగా దూరంగా పాటించాలి.దారి మార్గంలో తీగలు సమీపంలో కనిపించడం, ఇతర సమస్యలు ఉత్పన్నమైతే విద్యుత్ సిబ్బందికి ముందస్తుగా సమాచారం అందించి సేవలు పొందాలి. ఎత్తయిన లోహపు విగ్రహాలు తరలింపులో అత్యంత జాగ్రత్తలు పాటించాలి. అలంకరణలో లోహపు వస్తువులు వినియోగించొద్దు. నిమజ్జనానికి చెరువులు వద్ద వరుస క్రమంలో వెళ్లాలి. అధికారుల సూచనలు పాటిస్తూ ఉత్సవ విగ్రహాలను ముందుకు తీసుకెళ్లాలి. ఊరేగింపు చేసి నిమజ్జనం కోసం తీసుకొచ్చేసరికి చీకటిగా మారడంతో పైన ఉన్న వేలాడే ప్రమాదకర విద్యుత్ తీగలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరగవచ్చు.

#### మండపాల వద్ద ఇవి పాటించాలి

.విద్యుత్ సరఫరా కోసం స్తంభాల పైకి ఎక్కకూడదు. సంస్థ సిబ్బంది ద్వారా మాత్రమే కలెక్షన్లు పొందాలి. నాణ్యత ప్రమాణాలు కలిగిన విద్యుత్ వైర్లు ,స్విచ్ బోర్డులు వినియోగించాలి. అతుకులతో కూడిన సర్వీస్ తీగలను ఉపయోగించ కూడదు. కెపాసిటీ కలిగిన ఎం సిబి ఉపయోగించడం ద్వారా ప్రమాదాల నుంచి రక్షిస్తుంది. విద్యుత్ కనెక్షన్ పొందే క్రమంలో పరిసరాలను జాగ్రత్తగా పరిశీలించుకోవాలి. వైర్లు స్తంభాల దరిదాపుల్లో చిన్నపిల్లలను ఉంచొద్దు. ఎవరికైనా అనుకోకుండా ప్రమాదం సంభవిస్తే వెదురు, ప్లాస్టిక్ లాంటి వస్తువులు మాత్రమే ఉపయోగించి రక్షించే ప్రయత్నాలు చేయాలి. ఊరేగింపులు, శోభాయాత్రల మండపాల వద్ద ఎక్కడైనా విద్యుత్తు సమస్యలు అంతరాయలు ఏర్పడితే 1912 టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం అందించాలి. విద్యుత్ సిబ్బంది నిర్దేశిత సమయంలో సమస్యను పరిష్కరిస్తారు.

#### ఆందోళన కలిగిస్తున్న ప్రమాదాలు

.గత కొన్ని రోజుల క్రితం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో వినాయక విగ్రహాల తయారీలో భాగంగా తయారుచేసిన విగ్రహాన్ని బయటకు తీసుకు వస్తున్న క్రమంలో పైన ఉన్న విద్యుత్ తీగలు చూసుకోక పోవడంతో పది మంది విద్యుత్ ఘాతానికి గురై చెల్లాచెదురుగా పడిపోయారు. ఇద్దరు మృతి చెందారు. ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి.వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దు. విద్యుత్ పట్ల ఏమరుపాటుగా ఉండకూడదు. విద్యుత్ పనులను మా సిబ్బందితో మాత్రమే చేయించుకోవాలి. ఒకరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇతరులకు ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది.ఉత్సవ కమిటీ బాధ్యులు విద్యుత్ శాఖకు సహకరించాలి

వెంకట్ రెడ్డి.. ఏ ఈ, పెగడపల్లి ..టీజీ ఎన్ పి డి సి ఎల్

## శ్రీ లోకమాత పోచమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



లోకమాత పోచమ్మ తల్లి దేవాలయం 63వ వార్షికోత్సవం సందర్భంగా పోచమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్.జగిత్యాల పట్టణంలో శ్రీ లోకమాత పోచమ్మ తల్లి దేవాలయం 63వ వార్షికోత్సవం సందర్భంగా హాజరై పోచమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముస్కూ ఎల్లారెడ్డి,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,నాయకులు గాజుల రాజేందర్,బాలే శంకర్,కుసరి అనిల్,డిష్ జగన్,పంబల రాము, బోడ్ల జగదీష్,కూతురు రాజేష్, కొలగనీసత్యం, ప్రవీణ్,వెంకన్న,అంగడిమమతం సాయి,గట్టు రాజు,హరి,భక్తులు, తది తరులు పాల్గొన్నారు.

## బీర్పూర్ మండల కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యాధికారి ఆకస్మిక తనిఖీ

బీర్పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని జూనియర్ కళాశాలలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీ బి నారాయణ శనివారం రోజు ఆకస్మిక తనిఖీ చేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ వెంగళ తెలిపారు. కళాశాలలో నిర్వహిస్తున్న డిజిటల్ క్లాసులను మరియు కళాశాల రికార్డులను పరిశీలించి అధ్యాపక బృందానికి ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ డిజిటల్ క్లాసుల నిర్వహణపై విలువైన సూచనలను అందించడరని కళాశాలలో తరగతుల నిర్వహణ పైన విద్యార్థులతో ముచ్చటించి విషయాలు చర్చించినట్లు తెలిపారు. కళాశాలలో విద్యార్థిని విద్యార్థులు హాజరు శాతం రిజిస్టర్ల పరిశీలన మండలంలో సాధించిన ఉత్తీర్ణత గురించి రాబోయే సంవత్సరంలో అత్యధిక ఉత్తీర్ణత సాధించడానికి తగిన సూచనలు చేసినట్లు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు చదువులో మెలకువలు నేర్పడానికి ఎలాంటి సౌకర్యాలు ఉన్న వాటి నెరవేర్చడానికి తగిన సౌకర్యాలు కల్పించడానికి సూచనలు చేశారు.



## అక్షర వికాసం అన్ని జి.పిలలో జరగాలి

బీర్పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి, ఉలాస్ లైసెన్ ఆఫీసరు సుచనల సమస్త మండల విద్యాధికారులకి సూచనగా మండలంలో అన్ని గ్రామాలలో వారికి సరఫరా చేసిన ఉల్లాస్ శిక్షణా పుస్తకాలలో మార్గదర్శిని ని టీచర్ కు 1, వివో ఏకు 1 ఇవ్వాలి. " అక్షర వికాసం "అనే పుస్తకాలను ప్రతి గ్రామపంచాయతీ లలో గుర్తింపబడిన నిరక్షరాస్యుల సంఖ్యకు ఆధారంగ వివో ఏ లకు అందచేయాలి అని తెలిపారు ఆక్నాలెడ్జ్మెంట్ తీసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో ఉల్లాస్ ఎన్ఎల్ఐపి బీర్పూర్ మరియు ఎంపీడీవో భీమేస్, ఏపీఎం, ఆర్ పి ఎస్, వివో ఏ లు ఎంఈఓ నాగభూషణం ఆర్పీలు కదారి ప్రకాష్ చుక్క కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నానో యూరియాపై అవగాహన సదస్సు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

ధరూర్ గ్రామం జగిత్యాల అర్బన్ మండలం నందు మండల వ్యవసాయ అధికారి బి వినీల గారు రైతులకు నానో యూరియా మరియు నానో డి ఎ పి గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో క్షేత్ర ప్రదర్శన లో భాగంగా అనేగాళ్ల శేఖర్ గారి వరి పొలం లో ఇఫ్కో సంస్థ డెమాన్స్ట్రేషన్ నిర్వహించారు , దీనిలో ఇఫ్కో కంపెనీ జగిత్యాల జిల్లా మేనేజర్ శ్రీధర్ మాట్లాడుతూ రసాయనికి ఎరువులు వినియోగం తగ్గించుకొని, నానో ఎరువులను పిచికారి చేయాలని సూచించారు. నానో యూరియా పిచికారి చేయడం వలన పర్యావరణహితం అవుతుందని, నేలలో ఉండే ఉపయోగకరమైనటువంటి సూక్ష్మజీవులకు హాని జరగదని, నానో ఎరువులు పిచికారి చేయడం వలన పోషకాలు లభ్యత సమర్థవంతంగా ఉంటుందని సూచించారు. 500 ఎంఎల్ నానో యూరియా బాటిల్ ఒక బస్తా యూరియాతో సమానం అని, నానో టెక్నాలజీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని దాన్ని మొదటిసారిగా మన ఇఫ్కో సంస్థ యేసయ్య రంగంలో ఉపయోగించిందని తెలిపారు.నేల ఆరోగ్యంగా ఉంటేనే మానవాళి ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. జగిత్యాల ఏం ఏ ఓ వినీల మాట్లాడుతూ అధిక రసాయనికి ఎరువుల వినియోగం వలన కలిగే నష్టాలను గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగరాజు మరియు రైతులు పాల్గొన్నారు.



## శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు

ప్రభాతవార్త కొనరావుపేట:

శాంతియుత వాతావరణం లో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు అన్నారు శనివారం మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో గణేష్ మండప నిర్వాహకుల తో సమావేశంనిర్వహించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సదుద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు.వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం చేస్తామని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయాత్ర సాఫీగా సాగేలా పర్యవేక్షిస్తామన్నారు.గణపతి మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి ఒక్క గణపతి మండప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి.గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి నిరంతర నిఘా ఉంటుంది.24..7 నిరంతరం ప్రతి విగ్రహం వద్ద ఇద్దరు తప్పనిసరిగా ఉండాలి. పాయింట్ బుక్ ఏర్పాటు చేస్తాం, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుంది అన్నారు.

# రైతులకు యూరియా కొరత తీర్చాలి

**-రైతులపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల చిత్తశుద్ధి కరువు**
**-దిక్కుతోచని స్థితిలో జిల్లా రైతాంగం**
**-బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



రాష్ట్రంలో రైతులకు వ్యవసాయానికి సరిపడా యూరియా అందడం లేదని,ప్రభుత్వం యూరియా కొరత తీర్చాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన హైదరాబాద్ నుండి శనివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిరక్ష్య్లం కారణంగా యూరియా అందుబాటులో లేకపోవడంతో జిల్లా అన్నదాతలకు యూరియా కష్టాలు ఎదురవుతున్నాయని,రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారని విమర్శించారు.జగిత్యాల జిల్లాలో యూరియా కొరత వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, సమయానికి యూరియా అందక పంటలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జూలై, ఆగస్టు,సెప్టెంబరు నెలల్లో యూరియా వినియోగం అత్యధికంగా ఉంటుందని,ఈ తరుణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా సరఫరా చేయకుండా నిరక్ష్యం చేయడం తగదని పేర్కొన్నారు.యూరియా కోసం రైతులు అన్ని పనులు వదిలేసి క్యూలో నిలబడాల్సి వస్తుందని,అయినప్పటికీ యూరియా అందడం లేదని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఆరుగాలం శ్రమించే రైతులు తమ పంట పొలాలను రక్షించుకునేందుకు సకాలంలో యూరియా లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రభుత్వాలు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు సరిపడంతా యూరియాను ఆయా కేంద్రాల వారిగా అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు.అంతే కాకుండా గతంలో ఎన్నడు లేని విధంగా జిల్లాల్లో యూరియా కొరత కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని,నెలవారీ కేటాయింపుల ప్రకారం రాష్ట్రానికి ఎరువుల సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్ర,రాష్ట్రాల ప్రభుత్వాలపై ఉందన్న విషయం గుర్తుంచుకోవాలని హితవు పలికారు.గత బీఆర్ఎస్ హయంలో పదేళ్ల పాటు రైతుల పక్షపాతిగా తమ నాయకుడు మాజీ సీఎం కేసీఆర్ సారథ్యంలో అన్నదాతల కోసం అనేక సంస్కరణలు తెచ్చినట్లు గుర్తు చేశారు.రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామని,సకాలంలో ఎరువులు,విత్తనాలు అందుబాటులో ఉంచి, ఇబ్బందులు లేకుండా చూసామన్నారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వాల హాయంలో రైతులు ఎరువులు,విత్తనాలు పొందడానికి నానా ఇబ్బందులు పడుతుండడం తమను తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నట్లు అవుతుందన్నారు. ఈ ప్రభుత్వాలపై రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు నిరాశతోనే ఉన్నారని,రైతులు,ప్రజలు ఆశించిన అంత మేరకు పాలన జరగకపోవడం దురదృష్టకరమన్నారు.వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వాలకు అన్ని వర్గాల ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.కాగా జగిత్యాల జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల కారణంగా ఇప్పటికే పలుచోట్ల ఆయా పంటలు దెబ్బతింటున్నాయని, యూరియా కూడా సరైన సమయానికి అందకపోతే అన్నదాతల ఆవేదన మరింతగా పెరుగుతుందని వారి బాధను అర్థం చేసుకొని యూరియా కొరత లేకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మెట్‌పల్లి వార్త



## రహదారులపై గుంతలు పూడ్చాలని కమిషనర్‌కు వినతి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రధాన రహదారుల వెంబడి అక్కడక్కడ ఉన్న గుంతలను పూడ్చాలని బిఆర్ఎస్ నాయకులు ఒజ్జెల శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ మోహన్ కు శనివారం వినతిపత్రం అందజేశారు.అలాగే రోడ్ల ఇరువైపుల పెరిగిన చెట్ల కొమ్మలను కట్ చేయాలని,పలు వార్డులలో వినాయక మండపాల వద్ద పరిసరాలు శుభ్రపరచి బ్లీచింగ్ పౌడర్,స్ప్రే చేయించి శుభ్రంగా ఉంచాలని కోరడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గజం రవి, శివ చరణ్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో కుంటుపడిన రాష్ట్ర అభివృద్ధి

**-కల్యాణ లక్ష్మీ,షాధి ముబారక్ చెక్కులు పంపిణీ**
**-కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని,సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నారని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పట్టణంలోని విధిత్ రెడ్డి గార్డెన్స్ లో మెట్‌పల్లి పట్టణ,మండలానికి చెందిన 130 మంది కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ. 13,015,080/ ఒక కోటి ముప్పై లక్షల పదిహేను వేళ ఎనభై రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే సంజయ్ శనివారం అందిచేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరి ష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని,కరోనా కష్ట కాలం లోనూ పింఛన్లు అందించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందని,వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ ను ఆదరించాలని కోరారు.ఈకార్యక్రమంలో తహసీల్దార్ నీత,మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,బీఆర్ఏస్ నాయకులు మారు సాయిరెడ్డి,పీసు తిరుపతి,పుల్ల జగన్,డాకూరి వెంకటేష్,ఎల్ల చంద్రయ్య,దుద్దుల తిరుపతి, మొరపు తేజ,ఒజ్జెల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చందుర్తి ఆగస్టు 23 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఆదివారం 11 కేవి ఎక్స్‌ప్రెస్ ఫీడర్ లో మరమత్తు పనులు జరుగుతున్న నేపథ్యంలో చందుర్తి లో ఆదివారం ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 05 :00 గంటల వరకు విద్యుత్తు సరఫరా లో అంతరాయం ఉంటుందని సెస్ ఏఈ మహేష్ తెలిపారు, సెస్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## వట్టిమల్ల యువకుల శ్రమదానం

ప్రభాతవార్త కోనరావుపేట:




కొనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామంలో నవచైతన్య యూత్ ఆధ్వర్యంలో సనుగుల రోడ్డు నుండి ఎల్లమ్మ గుడి వద్ద వరకు రోడ్డుకు ఇరువైపులప్రమదాకారంగా ఉన్న చెట్లకొమ్మలను బాగు చేశారు పలువురు గ్రామస్తులు యూత్ సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమంలో నవ చైతన్య యూత్ అధ్యక్షులు. గుండా శ్రీకాంత్, ఉపాధ్యక్షులు ఉప్పరి ప్రణయ్, మరియు యూత్ సభ్యులు వడ్నాల గణేష్,వరాల పెద్దవిజయ్,వరాల చిన్న విజయ్,పాలకుర్తి మనోజ్,జెట్టి అశ్వంత్,జెట్టి జశ్వంత్,లకవత్ కార్తీక్, పూల్లూరి రాజేష్, జెట్టి శేసి, దీటి సాయి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాల్య దశ నుండే అంతరిక్ష పరిశోధనపై ఆసక్తి పెంచుకోవాలి


చందుర్తి,ఆగస్టు23 ప్రభాతవార్త:

విద్యార్థులు బాల్య దశ నుండే అంతరిక్ష పరిశోధనపై ఆసక్తి పెంచుకోవాలని ప్రధానోపాధ్యాయులు జలంధర్ రెడ్డి అన్నారుచందుర్తి మండలం, నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా శనివారం భారతీయ వ్యోమగాముల ఫోటో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్రో ఆధ్వర్యంలో నిర్వహించే భారతీయ అంతరిక్ష కార్యక్రమాలు వాటి విజయాలను, ఉపయోగాలను తెలిపారు. అనంతరం జాతీయ అంతరిక్ష దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఆగస్టు 23, 2023 రోజున చంద్రుని దక్షి ణ ధ్రువంపై చంద్రయాన్3 లోని విక్రమ్ ల్యాండర్ సురక్షితంగా దిగిన సందర్భంగా జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటమన్నారు. భారత అంతరిక్ష కార్యక్రమాలు ఆధునికంగా ముందుకెళ్లడానికి, ప్రజల దైనందిన జీవితాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతున్నాయన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపతి రమేశ్,అనిత, రాజు, ప్రణవి, లాస్య తదితరులు పాల్గొన్నారు.



## న్యాయవాదులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలవాలి

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త:



న్యాయవాదులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలవాలి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా దేవి శ్రీ గార్డెన్స్ లో శనివారం మెట్పల్లి, కోరుట్ల, జగిత్యాల్, ధర్మపురి, వేములవాడ, సిరిసిల్ల బార్ అసోసియేషన్ కాంగ్రెస్ పార్టీకి చెందిన న్యాయ వాదులతో సమావేశం టి పి సి సి లీగల్ సెల్ చై ర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గుండి జగదీశ్వర్ సమక్షంలో న్యాయవాదుల ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి న్యాయవాదుల సలహాలు సూచనలు స్వీకరించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ 41/ఎ సి ఆర్ పి సి బెయిలు విధానాన్ని వద్దు చేయాలని జూనియర్ న్యాయవాదులకు స్టైపండు సీనియర్ న్యాయవాదులకు పెన్షన్ న్యాయవాదులకు ఇంటి మంజూరు డెత్ బెనిఫిట్ 20 లక్షలకు పెంపు మెడికల్ క్యాష్ లెస్ ట్రీట్మెంట్ విధానం ఏపీపీ జిపి నియామకల్లో కాంగ్రెస్ సైనికులకు అవకాశం కల్పించాలని పలువురు సూచనలు చేశారు.ఇట్టి కార్యక్రమంలో మెట్పల్లి బార్ అసోసియేషన్ సభ్యులు కోటగిరి వెంకటస్వామి, కొమ్మిరెడ్డి లింగారెడ్డి, అలల సత్యం, హఫీజ్,రజాక్, కీర్తి, దినేష్, వంగ వేణు,జేడీ సుధాకర్,నల్ల రాజేందర్,సురక్ష ఆనంద్,సుమలత, ఏనుగు మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## మార్గదర్శి స్కూల్లో గోకులాష్టమి వేడుకలు

ప్రభాతవార్త కొనరావుపేట:


కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలోని మార్గదర్శి విద్యానికేతన్ స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు కరస్పాండెంట్ మండల చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్లో ఉన్న చిన్న పిల్లలతో శ్రీకృష్ణుని గోపికల వేషదరణ వేసి కల్చరల్ యాక్టివిటీస్ నిర్వహించి కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్కూల్లో పిల్లలకు చదువుతో పాటు అదనపు కల్చరల్ ఆక్టివిటీస్ నైపుణ్యం నేర్పిస్తారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సిరిసిల్ల నేతన్నలకు అండగా నిలవండి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఎమ్మెల్యే కేటీఆర్ లేఖ

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త.



పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. పవర్ లూమ్ కార్మికులపై పడుతున్న రూ. 35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి, వారికి రావాల్సిన రూ. 101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క కు సుదీర్ఘ లేఖ రాశారు. ఆత్మహత్యలే శరణ్యంసిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ సుమారు 25 వేల పవర్ లూమ్‌లు నడుస్తున్నాయని లేఖలో కేటీఆర్ వివరించారు. మారిన మార్కెట్ పరిస్థితులతో బతకలేక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న సిరిసిల్ల నేతన్నల తలరాత మార్చేందుకు తమ హయాంలో బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చామన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పని దొరకడంతో పాటు స్థిరమైన ఆదాయం లభించిందని తెలిపారు. అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగి ఆత్మహత్యల వైపు నెడుతున్నాయని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు.హైకోర్టు ఆదేశాలతో పెరిగిన భారంకుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50 శాతం విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు, అవగాహన లోపంతో ఎస్ఎస్ఐ యూనిట్లుగా మారడంతో ఇండస్ట్రీ3 కేటగిరీ కిందకు వచ్చాయని కేటీఆర్ వివరించారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు 127 ఎస్ఎస్ఐ యూనిట్లకు, అలాగే 191 ఇతర యూనిట్లకు మొత్తం రూ. 35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలు పడ్డాయని తెలిపారు. ఈ భారీ మొత్తాన్ని చెల్లించే స్థితిలో కార్మికులు లేరని, ఫలితంగా వారికి పవర్ లూమ్స్ నడపడం కష్టంగా మారిందన్నారు.ఆర్థిక ఇబ్బందుల్లో సెస్...పవర్ లూమ్స్‌కు ప్రభుత్వం నుండి రావాల్సిన రూ. 101.77 కోట్ల సబ్సిడీ విడుదల కాకపోవడంతో, సిరిసిల్ల కోఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లై సొసైటీ (సెస్) తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని కేటీఆర్ తెలిపారు. టీజీఎన్‌పీడీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ కొనుగోలు ఖర్చులను కూడా చెల్లించలేకపోతున్నదని వివరించారు.తక్షణ చర్యలు అవసరంనేత కార్మికులను ఆదుకోవడానికి, వారి జీవనోపాధిని కాపాడటానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని కేటీఆర్ కోరారు. బకాయిలను మాఫీ చేసి, సబ్సిడీలను విడుదల చేసి నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.




## మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

సిరిసిల్ల బ్యూరో, ఆగష్టు 23, ప్రభాతవార్త.

ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు.

## ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త

:వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజలు శాంతియుత ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై రమాకాంత్ పిలుపునిచ్చారు. శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని రెడ్డి సంఘ భవనంలో గణేష్ మండప నిర్వాహకులచే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఉత్సవాల విధి నిర్వహణలపై అవగాహన కల్పించారు. మండపాల వద్ద డీజేలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. వినాయ నిమజ్జన శోభాయాత్ర రోజున శాంతియుత వాతావరణంలో నిమజ్జనం చేసుకోవాలని, నిమజ్జనం ఉదయం నుండే



గణేష్ శోభాయాత్ర నిర్వహించుకోవాలన్నారు. తొమ్మిది రోజులపాటు జరిగే నవరాత్రి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క మండప నిర్వాహకులు, మండల ప్రజలు అందుకు సహకరించాలని కోరారు. సమావేశంలో ఆర్ఐ సత్యం, సెస్ ఏఈ ఆనంద్ కుమార్ లతోపాటు మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## టెక్స్ టైల్ పార్కులో కార్మికులకు శ్రమకు తగిన వేతనం అందించాలి

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త



..టెక్స్ టైల్ పార్కులో ప్రభుత్వ,ప్రైవేటు వస్త్రాలకు సంబంధించి కార్మికులకు శ్రమకు తగిన విధంగా యజమానులు కూలి పెంచాలని కార్మికులు చేపట్టిన సమ్మె ఈ రోజుకు 5 వ రోజుకు చేరింది.సమ్మెలో భాగంగా టెక్స్ టైల్ పార్కు గేటు ముందు కార్మికులు వంటా వార్పు కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా చేనేత జౌళి శాఖ ఏడి కార్మికుల కూలి పెంపు విషయంపై యజమానుల సంఘం, కార్మికులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.యజమానుల సంఘం నాయకులు కూలి పెంచేందుకు గడువు కావాలని సమ్మెను విరమించి కార్మికులు విధులలో చేరాలని కోరగా కార్మికులు ఒప్పుకోక కూలి పెంచిన తర్వాతనే సమ్మె విరమిస్తామని కార్మికులు యజమానులకు తెలిపారు.

## కాళేశ్వరం ప్రాజెక్ట్ కు ప్రపంచ గుర్తింపు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త.



కాళేశ్వరం నీళ్ల వల్లే తెలంగాణ సస్యశ్యామలం అయిందని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వేణు పేర్కొన్నారు.పల్లె నర్సింహారెడ్డి అధ్యక్షతన శనివారం మండలములో ఉన్న అన్నపూర్ణ రిజర్వాయర్ ను పరిశీలించారు.వేణు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మధ్యమానేరు కుడికాల్వ ద్వారా ఇల్లంతకుంట,గన్నేరువరం,బెజ్జంకి మండలాల చెరువులు,కుంటలు నింపాలి అని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రపంచ గుర్తింపు పొందిన ప్రాజెక్ట్ అన్నారు.ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి రాజిరెడ్డి,ఒగ్గు నరసయ్య,కేతిరెడ్డి వెంకట నరసింహారెడ్డి,ఉడతల వెంకన్న,బిల్లవేని పరుశురాం, ఎండి సాదుల్,వడియాల సత్యనారాయణ రెడ్డి,బాల గౌడ్,వోల్లాల రవి,ఆకుల శ్రీనివాస్,పండుగు భాస్కర్, చిలువేరు సంతోష్ రెడ్డి,అవారు బాబు,సతీష్, బాలయ్య,అక్కరవేణి చంద్రమౌళి,బుర్ర బాలకిషన్ యాదవ్,నవీన్ ముదిరాజ్, పత్రి అంజయ్య యాదవ్,ఒరుపుల రాములు యాదవ్,కొట్టె వెంకన్న,కేశవేణి శ్రీనివాస్, కనకయ్య, భైరి బాలయ్య, అశోక్ పాల్గొన్నారు.

## విద్యా శాఖ డైరెక్టర్ ను కలిసిన బిటీఎఫ్ నాయకులు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్ ను బిటి ఎఫ్ నాయకులు శనివారం హైదరాబాద్ లో కలిశారు.షాలువాతో సత్కరించారు.రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల పర్యవేక్షణ కొనసాగాలని కోరారు.ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు రోస్టర్ విధానంలో అన్యాయం జరుగుతుందని వెంటనే వాటిని సవరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్,ఉపాధ్యక్షులు కిషన్,జాడి రాజన్న,జాదవ్ వెంకట్రావు నాయక్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు.

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులనుమండల కాంగ్రెస్ నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు వస్తాయని పేర్కొన్నారు.నిరుపేదల సంక్షేమానికి రేవంత్ ప్రభుత్వంప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు పునాది అని అన్నారు.పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, మచ్చ శ్రీనివాస్,సత్తు శ్రీనివాస్ రెడ్డి,మునిగల రాజు,బాలు,పెద్దూరు తిరుపతి,ముక్క వాసు,మోర లక్ష్మీ రాజం, సామల గణేష్,సామల రమేష్,రావల్లి ఆనందం,సుద్దాల శ్రీనివాస్,హమీద్,లబ్ధిదారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి వేడుకలు జరుపుకోవాలి

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త.

వాతావరణంలో గణేష్ నవరాత్రి వేడుకలు జరుపుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే పిలుపునిచ్చారు.శనివారం సిరిసిల్ల పట్టణంలోని పద్మనాయక కల్యాణ మండపంలో హిందు ఉత్సవ కమిటీ ప్రతినిధులు, గణేష్ మండపాల నిర్వహకులతో సమావేశం ఏర్పాటు చేసి గణేష నవరాత్రి ఉత్సవాలు... అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై పాటించాలిసిన నియమ నిబంధనాలపై ఎస్పీ దిశ నిర్దేశంచేశారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....పోలీస్ వారికి సహకరిస్తు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి వేడుకలు జరుపుకోవాలని,పోలీస్ శాఖ నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు.ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు ఇబ్బంది తలెత్తకుండా గణేష్ మండపాలను పోలీస్ అనుమతితో ఏర్పాటు చేసుకోవాలని,నిబంధనలకు లోబడి గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన రోజున నిర్దిష్ట సమయానికి విగ్రహాలను మండపానికి చేరుకునే విధంగా నిర్వాహకులు చూసుకోవాలని,చివరి రోజు మధ్యాహ్నం నుండే గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రారంభించి,నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తయ్యే విధంగా సహక రించాలన్నారు.మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదని, ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు తప్పకుండ ఏర్పాటు చేయలని తెలిపారు. తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

**-విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**-గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు**

**-జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గణేష్ నవరాత్రి ఉత్సవాలు,వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత కోరారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు, పండుగ నేపథ్యంలో కమిటీ సభ్యులతో, ఏర్పాట్లపై అధికారులతో కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ మున్సిపల్, విద్యుత్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో జిల్లాలో పట్టణాలలో లోలెవెల్ లో ఉన్న విద్యుత్ తీగలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గణేష్ నిమజ్జనానికి వెళ్లే రూట్లలో విద్యుత్ తీగల విషయంలో ఆ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రూట్ క్లియరెన్స్ సమర్పించాలని అన్నారు. వేడుకల కోసం లైటింగ్, శానిటేషన్, బ్లీచింగ్ వంటి పనులను మున్సిపల్ ఆధ్వర్యంలో పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో వైద్యాధికారులు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో షిఫ్ట్ ల వారీగా ఈతగాళ్లను, బోట్ లను ఏర్పాటు చేయాలన్నారు. కంట్రోల్ రూమ్ ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక, మైనింగ్, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు, అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వినాయక నిమజ్జనం రోజున సాధ్యమైనంత త్వరగా విగ్రహాలను నిమజ్జన ఉత్సవానికి తరలించాలని కోరారు. విగ్రహాలను నిమజ్జనానికి తరలించే రూట్లలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చూడాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు గణేష్ ఉత్సవాల సందర్భంగా మునిసిపల్, ఎలక్ట్రిసిటీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఆ శాఖల సిబ్బందిని షిఫ్టుల వారీగా విధుల్లో ఉంచాలని అన్నారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా గణేష్ మండపాల ప్రాంతాల దగ్గర సాని స్టేషన్ ఏర్పాటు చేస్తాం జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ మాట్లాడుతూ ఈసారి జగిత్యాల జిల్లా లోని గణేష్ ఉత్సవాలు పకడ్బందీగా జరిగేలా చూస్తామని ఎలాంటి ఆ వాంఛనాలు జరగకుండా ఏర్పాట్లు చేసుకుంటాం పోలీస్ శాఖకు సహకరించాలని తగిన సేవలు అందుతాయని తెలిపారు. నిమజ్జన ప్రాంతాలైన జగిత్యాల పట్టణ కేంద్రంలోని చింతకుంట చెరువుల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుతామని తెలిపారు. ప్రత్యేకంగా రాత్రి సమయాల్లో మండపాల నిర్వాహకులు అందుబాటులో ఉండాలని సూచించారు. పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకొని అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జగిత్యాల కోరుట్ల మెట్పల్లి ఆర్డీవోలు మధు సూదన్ జివాకర్ రెడ్డ శ్రీనివాస్ డీఎస్పీ రఘు చందర్ , జిల్లా అధికారులు ఉత్సవ కమిటీ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

---

# జగిత్యాల వార్త

## మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:




జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామ రెడ్డి సంఘం నందు కరీంనగర్ చెందిన మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం రోజున ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో 200 మందికి ఆసుపత్రి డాక్టర్ సాయి చరణ్ వైద్య పరీక్షలు నిర్వహించారు గ్రామస్తులకు సీజనల్ వ్యాధులు సాదారణ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి అవసరమైన వారికి షుగర్ బీపీ ఈసీజీ పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ లక్ష్మీపూర్ గ్రామస్తులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు ఈ శిబిరంలో రెడ్డి సంగం ప్రెసిడెంట్ రాజిరెడ్డి ఎం.స్వామిరెడ్డి ఎస్. జీవన్ రెడ్డి, పి. జీవన్ రెడ్డి, పి.తిరుపతిరెడ్డి సుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్ దాసరి చంద్రశేఖర్ జి.మహేష్ తదితరులు పాల్గొన్నారు

---

# మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి

**-మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని,నారీ ఆరోగ్యంకై మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో తమ వంతు కృషి చేస్తున్నామని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లంబా, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ల ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నారీ మహిళా ఆరోగ్య సంకల్పం ప్రియదర్శిని ఉడాన్ ( సానిటరీ న్యాప్ కిన్ ) కార్యక్రమం లో భాగంగా శనివారం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభారాణి, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లతో కలిసి న్యాప్ కిన్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళా ఆరోగ్యం, బాలికల రక్షణ దృష్ట్యా జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉచితంగా శానిటరీ న్యాప్కిన్ పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం మహిళలు



మహిళలు, పిల్లలు సురక్షితంగా ఉండడంతో పాటు, క్యాన్సర్, రిప్రొడక్టివ్ సమస్యలను నివారించడం, రుతుక్రమ సమయంలో శుభ్రత పాటించడం ఆరోగ్యానికి చాలా ముఖ్యమని, ఇది ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడుతుందని విజయలక్ష్మి చెప్పారు. ప్రతి మహిళా ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. ఋతుక్రమనేది మహిళా శరీరంలో జరిగే ఒక సహజమైన మార్పు మాత్రమేనని,ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభారాణి , పట్టణ అద్యక్షురాలు పిప్పరి అనిత, జిల్లా వైస్ ప్రాసిడెంట్ అల్లాల సరిత, చిట్ల లత, రేణుక, పద్మ , జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ అలియా గ, కాలేజ్ లెక్చరర్స్ పాల్గొన్నారు.

---

# సిపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ విధానం రద్దు చేసి వెంటనే ఓపిఎస్ విధానాన్ని అమలు పరచాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా శాఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. తపస్ నిరసన కార్యక్రమంలో భాగంగా పాఠశాల ల్లో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపి మధ్యాహ్న భోజన విరామ సమయంలో జగిత్యాల అర్బన్ రూరల్ మండలాల తహసిల్దార్ ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పిస్తూ.. సాయంత్రం జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సెప్టెంబర్ ఒకటి 2004 తర్వాత నియామకమైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేసారు,ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర సహాధ్యక్షుడు ఆయన నరేందర్రావు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్నాల రాజశేఖర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య బోయినపల్లి ప్రసాదరావు జిల్లా నాయకులు మహిపాల్ రెడ్డి రామక్రిష్ణ దేవరకొండ శ్రీనివాస్,శ్రీనివాసరావు తిరుమలరెడ్డి గంగా రెడ్డి చంద్రశేఖర్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

---

# చివరి రోజు శ్రావణమాస
# శ్రీ లలితా సహస్రనామ పారాయణం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వారి శ్రావణమాసం ఉత్సవాల్లో భాగంగా నిన్నటితో చివరి రోజు, రచన లెక్చరర్ గారి రాజ్యలక్ష్మి అపార్ట మెంటులో ఘనంగా నిర్వహించారు. ఈరోజు ముగింపు సందర్భంగా, అధిక సంఖ్యలో భక్తులు, మాతలు కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యనిర్వాహకులు, గుడి కందుల శ్రీనివాస్, బోనగిరి శ్రీనివాస్, సామాజిక కార్యకర్త తవుటు రామ చంద్రం తదితరులు పాల్గొన్నారు.

---

# జిల్లా బంధన్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో పదవ వార్షికోత్సవ వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



పట్టణంలో జిల్లా బంధన్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం బ్రాంచ్ అధికారులు మరియు వినియోగదారులు ఘనంగా పదో వార్షికోత్సవం కార్యక్రమాన్న జరుపుకున్నారుఈ సందర్భంగా, బ్రాంచ్ మేనేజర్ కస్టమర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, బంధన్ బ్యాంక్ తక్కువ సమయంలోనే ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుందని మరియు పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంలో ప్రత్యేక పాత్ర పోషించిందని అన్నారు. భవిష్యత్తులో, పెద్ద మొత్తంలో రుణాలు అందించడం ద్వారా పేద మరియు మధ్యతరగతి అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జగిత్యాల బంధన్ బ్యాంక్ మేనేజర్ గైని నగేష్,తిలీలిలీ గంగాధర్, క్యాషియర్ వరలక్ష్మి, ఆర్ఓలు అప్పని రాజు, నరేష్ యాదవ్, ఆర్ఈలు అడ్డగురి రాజు, నవ్య, ఎల్ఎస్ఓ భార్గవి మరియు బంధన్ బ్యాంక్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

---

# ఘనంగా 2వ జాతీయ అంతరిక్ష దినోత్సవం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో శనివారం భౌతిక శాస్త్ర విభాగం కంప్యూటర్ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా 2వ జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల వృక్ష శాస్త్ర విభాగాధిపతి, వైస్ ప్రిన్సిపాల్ జి చంద్రయ్య మాట్లాడుతూ ఇస్రో చేపట్టిన చంద్రయాన్ 3 విజయవంతమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం ఆగస్టు 23ను జాతీయ అంతరిక్ష దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. ఇస్రో చేపట్టిన వివిధ అంతరిక్ష ప్రయోగాలు మానవ వికాసంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని, ఈ రంగంలో ముందున్న దేశాలు ప్రపంచ భవిష్యత్తును శాసిస్తాయని, అందుకే అంతరిక్షమే హద్దుగా భారత్ ఎదుగు తోందన్నారు.ఇలాంటి కార్యక్రమానికి రూపకల్పన చేసి నిర్వహించినందుకు భౌతికశాస్త్ర విభాగాధిపతి కె. రామచంద్రం కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు శ్రీ సత్యంలను కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం తదితరులు అభినందించారు.ఈ కార్యక్ర మానికి కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ టి. ప్రమోద్ కుమార్ అధ్యక్షత వహించగా, అధ్యాపకులు శ్రీలత, యం.డి. రహీం, వాసాల వం ప్రసాద్,కుమారి నీరజ, జమున, సంగీత, ఫిజికల్ సైన్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత,విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి:కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత, విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా చూడాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశుసంక్షేమశాఖ అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. జిల్లాలోని 221 పాఠశాలల్లో, 70 వసతి గృహాలు, ఇనిస్టిట్యూషన్లో మత్తుపదార్థాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి 26వేల 700 మంది విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు. మిగిలిన




పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను సందర్శించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. షీ టీమ్ లను కూడా అవగాహనలో భాగస్వామ్యం చేయాలన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ పోలీసుశాఖ తరఫున గత 7 నెలల్లో 75 కార్యక్రమాలు నిర్వహించి 6550 మంది విద్యార్థులకు మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన కల్పించామని తెలిపారు. డాగ్ స్క్వాడ్ ద్వారా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. 11 ప్రదేశాల్లో అకస్మాత్తుగా తనిఖీలు చేశామని, 31.



360 కేజీల గంజాయిని సీజ్ చేశామని తెలిపారు. 16 కేసులు నమోదు చేసి 39 మందిని అరెస్టు చేశామని వెల్లడించారు. 390 డ్రగ్ డిటెక్షన్ కిట్లను తెప్పించామని తెలిపారు. మాదక ద్రవ్యాలు వినియోగిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్వినితానాజీవాకడే, ఎక్సైజ్‌శాఖ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ పుల్లయ్య, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, విద్యాశాఖ కోఆర్డినేటర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి నిద్రిస్తున్న సమయంలో విద్యార్థులను కరిచిన ఎలుకలు

విచారిస్తున్న ఎంఈఓ లక్ష్మీనారాయణ

శంకరపట్నం, ప్రభాతవార్త:



మండల మండల కేంద్రంలోని కేశవపట్నం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 9 మంది విద్యార్థినిలను ఎలుకలు కరిచిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం రాత్రి విద్యార్థులు పడుకున్న సమయంలో ఎలుకలు వచ్చి 9మంది విద్యార్థులను కరిచాయి. వెంటనే విద్యార్థులు విషయాన్ని ఎస్ఓ మాధవికి తెలియజేయగా విషయాన్ని బయటకి పొక్కకుండా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి పిల్లలకు చికిత్స చేపిచ్చినట్లు సమాచారం. విషయం బయటికి రావడంతో ఎంఈఓ లక్ష్మీనారాయణ కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలకు వచ్చి ఘటనకు సంబంధించిన విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వైద్య బృందం వచ్చి విద్యార్థులకు మరోసారి పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసు కుంటామని చెప్పారు.

## రోబోట్స్ ఎడ్యుకేషన్ సద్వినియోగం చేసుకోవాలి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



సోహం అకాడమీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న రోబోట్స్ ఎడ్యుకేషన్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శనివారం సప్తగిరి కాలనీ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులు ప్రదర్శించిన రోబోటిక్స్ ప్రయోగాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. జిల్లాలోని 15 ప్రభుత్వ పాఠశాలల్లో సోహం అకాడమీ రోబోటిక్స్ ఎడ్యుకేషన్ ను ఉచితంగా అందిస్తోంది. థియరీతోపాటు ప్రయోగాత్మకంగా నిజజీవితంలో రోబోట్స్ ని తయారు చేయడం, వినియోగించడం పై పాఠాలు నేర్పుతున్నారు. నేర్చుకున్న అంశాల ద్వారా విద్యార్థులు సొంతంగా ప్రయోగాలు చేసేలా శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ తరగతికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి రోబోట్స్ విద్య నేర్చుకుంటున్న బాలికలతో మాట్లాడారు. వారు తయారు చేసిన పరికరం ఏ సమయంలో ఏ అవసరానికి ఉపయోగపడుతుందో అడిగి తెలుసుకున్నారు. రోబోట్స్ ఎడ్యుకేషన్ ను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో రాణించాలని ఆకాంక్షించారు. జిల్లా సైన్స్ మ్యూజియంలోనూ ఒక గదిని కేటాయించి రోబోట్స్ ఏర్పాటు చేయాలని, పిల్లలకు రోబోట్స్ ఎడ్యుకేషన్ అవగాహన వస్తుందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, సోహం అకాడమీ ఫౌండర్ సహదేవ్, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలు

కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:




పర్యావరణ పరిరక్షణకు దోహదపడే మట్టి విగ్రహాలు పూజించలని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. యువ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మట్టి గణపతులను పూజిద్దాం! పర్యావరణాన్ని కాపాడుదాం!! ప్రజలకు అవగాహన కల్పిస్తూ రూపొందించిన పోస్టర్ ను శనివారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలసత్పతి మాట్లాడుతూ ఇంటింటా మట్టి గణపతి విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు దోహదపడే మట్టి గణపతులను ప్రతిష్టించాలని కోరారు. కరీంనగర్ సిపి గౌస్ ఆలం మాట్లాడుతూ రసాయనలతో తయారుచేసే రంగురంగుల వినాయకులతో పర్యావరణం ముప్పు పొంచి ఉందన్నారు. పిఓపి తో తయారైన వాటిని ఆదరిస్తే జీవరాశి మనుగడకు ప్రమాదకరమన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డిఓ మహేశ్వర్, యువ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు, స్వచ్ఛంద సంస్థసభ్యులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:




నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు. తిమ్మాపూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ క్రైమ్ సబ్ ఇన్‌స్పెక్టర్ అనిల్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 500 మందికి పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సైబర్ నేరగాళ్లు అనుసరించే వివిధ రకాల మోసాలపై పోలీసులు వివరించారు. ముఖ్యంగా, బ్యాంక్ వీగిశి వివరాలు, ఆధార్ కార్డు వివరాలు, బ్యాంక్ ఖాతాలను ఇతరులతో పంచుకోవడం వల్ల కలిగే నష్టాలను ఉదాహరణలతో వివరించారు. డిజిటల్ అరెస్ట్ , ఫిషింగ్ సందేశాలను ఎలా గుర్తించాలో, వాటి బారిన పడకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. ప్రస్తుతం సైబర్ మోసాలు రోజురోజుకీ పెరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పోలీసులు నొక్కి చెప్పారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ సైబర్ నేరాలపై అవగాహన కల్పించడానికి కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. మీ విద్యాసంస్థ లేదా కార్యాలయంలో కూడా సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించుకోవాలనుకుంటే, కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీసులను ఈ నంబర్‌కు 87126 65866 సంప్రదించవచ్చని తెలియజేశారు.

# కరీంనగర్ వార్త

## అల్ఫోర్స్ లో ఆకట్టుకున్న న్యూట్రిషన్ ఎక్స్ పో

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



పౌష్టికరమైన ఆహారాన్ని విద్యార్థులకు ఇవ్వడం వలన చాలా ఆరోగ్యంగా ఉంటారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో వినుత్నంగా ఆలోచింపచేసే విధంగా ఏర్పాటు చేసినటువంటి న్యూట్రిషన్ ఎక్స్ ఫో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. పౌష్టికరమైన ఆహారం లేకపోవడం వలన ఎంతోమంది రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. పౌష్టికరమైన ఆహారాన్ని తప్పనిసరిగా చిన్నతనం నుండే అలవాటుగా చేయాలని, వారి ఎదుగుదలకు ఎటువంటి ఆటంకాలు ఉండవని అభిప్రాయపడ్డారు. నేటి పోటీ ప్రపంచంలో సమయ భావం వలన చాలా మంది కలుషిత ఆహారానికి అలవాటు పడ్డారని విచారం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని, శరీరాన్ని దృఢంగా చేసేటువంటి ఆహారపు అలవాటను అలవర్చుకొని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడమే కాకుండా ఎక్కువకాలం పాటు జీవించే విధంగా పలు సూచనలను సలహాలు పాటిస్తూ జీవనాన్ని కొనసాగించాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ప్రాంగణంలో వివిధ రకాల పౌష్టికరమైన ఆహారాన్ని చేసేటువంటి వస్తువులతో చక్కగా అలంకరించారు. విద్యార్థులు వివిధ రకాల పౌష్టికర ఆహారాల గురించి స్పష్టంగా సమగ్రంగా సమాచారాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నమూనాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పైలట్ గ్రామంలో సంక్షేమ పథకాలు అమలు చేయండి

తహసీల్దార్ కు వినతిపత్రం ఇచ్చిన బీజేపీ నాయకులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో 100 శాతం ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు విషయం లో ప్రభుత్వం వెంటనే స్పందించాలని శనివారం తిమ్మాపూర్ బీజేపీ నాయకులు తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ని వినతిపత్రం ద్వారా కోరారు. అధికారం లోకి వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల పేరుతో ప్రతీ మండలం లో ఒక గ్రామాన్ని పైలట్ గ్రామం గా ఎంచుకుంది. ఐతే పైలట్ గ్రామం గా ఎంపిక చేసినప్పటికి సంక్షేమ పథకాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నదని బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి ఆరోపించారు. పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసి మోసపూరిత హామీల తో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నదని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ హామీల ను పైలట్ గ్రామం లో వెంటనే అమలు చేసేలా స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చొరవ తీసుకోవాలని డిమాండ్ చేసారు. మండల ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, రామిడి మహేందర్ రెడ్డి, జాడి రాజు, అన్నాడి రమణారెడ్డి, ఎండి తాజోద్దీన్, బోళ్ల శంకర్, సిద్ద శ్రీనివాస్, బుడిగె మహేష్, పబ్బుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు, ఉత్సవాలను నిర్వహించుకోవాలి

-- రూరల్ సిఐ

**వీణవంక, ప్రభాత వార్త:**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జమ్మికుంట రూరల్ సిఐ కె. లక్ష్మినారాయణ అన్నారు. వీణ వంక మండలం చల్లూరు గ్రామంలో శనివారం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, వినాయక, దుర్గామాత ఉత్సవాల దృష్ట్యా ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆలం గౌస్ ఆదేశానుసారం వీణవంక పోలీసుల ఆధ్వర్యంలో 30 మంది రాపిడ్ యాక్షన్ ఫోర్స్, ఎస్ఏఎఫ్ ఫోర్స్, స్థానిక పోలీస్ సిబ్బందితో కవాత్ నిర్వహించారు. దీనిని ఆర్‌పిఎఫ్ కమాండెంట్ భగేల్, స్థానిక జవాన్ బషీరోద్దీన్‌ను రూరల్ సిఐ లక్ష్మి నారాయణ, ఎస్ఐ ఆవుల తిరుపతి లతో పాటు గ్రామస్థులు ఘనంగా సన్మానించగా, కాగా సిఐ కవాత్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట, ఇల్లందకుంట ఎస్ఐ లు నాగరాజు, క్రాంతి కుమార్, స్థానిక పోలీసులతో పాటు గ్రామస్థులు, పంచాయితీ కార్యదర్శి నాగరాజు, నసీరుద్దీన్, రామిడి ఆదిరెడ్డి, పొదిల రమేష్, ఏలే మధుసూదన్, లక్ష్మణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



-- ప్రతి యువకుడు సైన్యంలో చేరాలి...

-- స్థానిక గ్రామ జవాన్..

మేము దేశ రక్షణ కోసం బాధ్యతగా విధులు నిర్వహిస్తున్న ప్రజల ఆత్మీయత, అభిమానాన్ని పొందుతామని చల్లూరు గ్రామానికి చెందిన జవాన్ బషీరోద్దీన్ ఆనందాన్ని వ్యక్తం చేశాడు. అంతే కాకుండా మావల్లె ప్రతి యువకుడు సైన్యంలో చేరాలని కోరాడు. ఈ సందర్భంగా జవాన్ బషీరోద్దీన్‌ను ను కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆప్యాయతగా పలకరించి ఘనంగా సన్మానించారు.

# వీధి కుక్కలకు బర్త్ కంట్రోల్ ట్రీట్ మెంట్

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



హుజురాబాద్ పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న వీధి కుక్కల బెడదను అరికట్టడానికి హుజురాబాద్ మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు యూపీ (ఉత్తరప్రదేశ్) నుండి ప్రత్యేక శిక్షణ పొందిన బృందాలను రప్పించారు. ఈ బృందాలు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న వీధి కుక్కలను పట్టుకొని, వాటిని యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ కు తరలిస్తున్నాయి. అక్కడ ప్రతి కుక్కకు స్టెరిలైజేషన్ (పునరుత్పత్తి నిలిపివేత) శస్త్రచికిత్స నిర్వహిస్తున్నారు. దీనివల్ల వాటి సంతతి పెరగకుండా నియంత్రించవచ్చు. శస్త్రచికిత్స తో పాటు, కుక్కలకు రేబిస్ వ్యాక్సిన్ కూడా ఇస్తున్నారు. దీనివల్ల అవి ఎవరినైనా కరిచినా కూడా రేబిస్ వైరస్ వ్యాపించే ప్రమాదం ఉండదు. పెరగకుండా నియంత్రించవచ్చు. శస్త్రచికిత్స తో పాటు కుక్కలకు రేబిస్ వ్యాక్సిన్ కూడా ఇస్తున్నారు. దీనివల్ల అవి ఎవరినైనా కరిచినా కూడా రేబిస్ వైరస్ వ్యాపించే ప్రమాదం ఉండదు. వ్యాక్సిన్, స్టెరిలైజేషన్ ప్రక్రియలు పూర్తయిన తర్వాత, ఆయా కుక్కలను వాటిని పట్టుకున్న ప్రదేశాల్లోనే తిరిగి వదిలిపెడుతున్నారు. ఈ వినూత్న కార్యక్రమం వల్ల కుక్కల సంఖ్య అదుపులో ఉండటమే కాకుండా ప్రజల భద్రత కూడా పెరుగుతుందని అధికారులు తెలిపారు. మున్సిపల్ అధికారులు చేపట్టిన ఈ చర్యలను పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు.

# శాంతి భద్రతల పై ప్రజలకు భరోసా కోసమే పోలీస్ కవాతు

-- జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలో శనివారం రాబోయే గణేష్ నవరాత్రుల ఉత్సవాలు, రాబోయే ఎలక్షన్లు, దుర్గామాత నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ సుధగాని రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్, సాట్ టీం, స్థానిక పోలీసులతో జమ్మి కుంట పట్టణంలో కవాతు(ఫ్లాగ్ మార్చ్) నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ పోలీస్ కవాతు నిర్వహించడం ప్రధానంగా ప్రజలకు శాంతి భద్రతలపై భరోసా కల్పించడం కోసమేనని అన్నారు. భవిష్యత్తులో శాంతి భద్రతలను పెంపొందించడం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా చేసే అవాంఛనీయ సంఘటనలను నివారించడం సిబ్బందికి ఈ ప్రాంతాలపై అవగాహన పెంచడం కోసమని తెలిపారు. ఈ సందర్భంగా రాపిడ్ యాక్షన్ ఫోర్స్ పోలీసు సిబ్బందితో కలిసి జమ్మికుంట పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణ నుండి ప్రారంభమై గాంధీ చౌరస్తా, బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా మీదుగా పట్టణంలోని అన్ని ప్రధాన వీధుల



నుండి కొనసాగింది. జమ్మికుంట పట్టణ పరిధిలోని పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో కవాతు (ఫ్లాగ్ మార్చ్) నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి, పట్టణ శాఖ అధ్యక్షులు సుంకరి రమేష్, జమ్మికుంట మండల మాజీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బొంగోని వీరన్న, జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్, రాపిడ్ యాక్షన్ ఫోర్స్, పోలీస్ శాఖ బృందాన్ని శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమలో జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్, జమ్మికుంట ఎస్ఐ సతీష్, పోలీస్ సిబ్బంది, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో పోలీసుల కవాతు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** హుజురాబాద్ పోలీసులు, 99 వ బెటాలియన్ రాపిడ్ యాక్షన్ ఫోర్స్ తో కలిసి పట్టణంలో శనివారం పోలీసుల కవాతు కార్య క్రమం నిర్వహించారు.



పట్టణంలోని పలు వీధుల గుండా కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ సిఐ కరుణాకర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ప్రధానంగా ప్రజలకు భరోసా కల్పించడం, భవిష్యత్తులో శాంతి భద్రతలను పెంపొందించడం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా చేసే అవాంఛనీయ సంఘటనలను నివారించడం అని తెలిపారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే వినాయక మండపాల నిర్వాహకులు పోలీస్ సిబ్బందికి సహకరించి పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీకి మద్దతుగా కమలాపూర్ యువజన కాంగ్రెస్ నిరాహార దీక్ష

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు కరీంనగర్ లో నిరాహార దీక్ష లో పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లాలో యువజన కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ శ్యామ్ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ నిరాహార దీక్ష రాహుల్ గాంధీకి మద్దతుగా, దేశంలో ఓట్ల దొంగతనం గురించి నిరసనగా చేపట్టారు. ఈ నిరాహార దీక్షలో కమలాపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్, మాట్ల రాజేష్, దినేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ నిరాహార దీక్ష ద్వారా యువజన కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీకి తమ మద్దతును తెలియజేశారు.







# కమలాపూర్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఇందిరమ్మ గృహాలు, డబుల్ బెడ్ రూమ్ ల పరిశీలన

**కమలాపూర్, ప్రభాత వార్త:**





హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ శనివారం గూడూరు, కమలాపూర్ గ్రామపంచాయతీలలో పర్యటించారు. ఈ పర్యటన సందర్భంగా వారు గూడూరు, కమలాపూర్ గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను పరిశీలించారు. అనంతరం దేశరాజుపల్లిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ గృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ గృహాలు మంజూరైన లబ్ధిదారులు తప్పనిసరిగా 45 రోజుల్లో బేస్‌మెంట్ స్థాయిని పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా నిర్మాణంలో ఉన్న, మంజూరైన అన్ని గృహాలు సెప్టెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయని పక్షంలో ఆ గృహాలను రద్దు చేసి, అర్హులైన వారికి మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు, మండల తహశీల్దార్ సురేష్, హౌసింగ్ డిఈ సిద్ధార్థ నాయక్, పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని శంభునిపల్లి గ్రామంలో సీజనల్ వ్యాధుల నివారణ కోసం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరం జిల్లా వైద్య అధికారి డాక్టర్ అప్పయ్య ఆదేశాల మేరకు నిర్వహించబడింది. ఈ శిబిరంలో వర్షా కాలంలో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ఉచిత వైద్య సేవలు అందించబడ్డాయి. డాక్టర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో 56 మంది రోగులకు వైద్యం అందించబడిందని, ఉచితంగా మందులు పంపిణీ చేయబడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె దవఖాన సిబ్బంది, డాక్టర్ అరుణ్ కుమార్, ఏఎన్ఎం లావణ్య, హెల్త్ అసిస్టెంట్స్ రాము, ఆశా కార్యకర్తలు రజిత, కోమల, రాణి, కావ్య, సంధ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరం ద్వారా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వారి ఆరోగ్య పరిరక్షణకు సహాయపడింది.

# రైతులు యూరియా కొరకు అధైర్య పడవద్దు

- అవగాహన రాయిత్యంతో మాట్లాడుతున్న మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



రైతులు యూరియా కొరకు అధైర్యపడవద్దని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. పట్టణంలోని స్థానిక సింగల్ విండో సొసైటీ కార్యాలయంలో అధ్యక్షుడు శ్రీగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలం పంటలకు సరిపడా యూరియాను జిల్లాలో పకడ్బందీగా సరఫరా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ సాగు జరుగుతున్న పంటను అంచనా వేసి సింగిల్ విండో ఫర్టిలైజర్ల ద్వారా రైతులకు యూరియాను అందిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎక్కడ ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఎన్ డి ఏ లోఉన్న బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రానికి యూరియాను అందించడంలో వైఫల్యం చెందారని ఎద్దేవా చేశారు. జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల 76, వేల పై చిలుకు పంటలు సాగుబడి అవుతోందని 28 లక్షల ఒక వంద 95 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని అన్నారు. పెద్దపల్లి,రామగుండం, మంథని, ధర్మారం అన్ని మండలాలలో రెండు లక్షల 50 వేల ఎకరాలు సాగు జరుగుతుందని మరో 15 వేల ఎకరాలు రైతులు వరి నాట్లు వేస్తున్నారని పేర్కొన్నారు. ఎస్సారెస్పీ ద్వారా చెరువులు కుంట లు సమృద్ధిగా ఉండడంతో సాగు బడికి రైతులు ముందుకు వచ్చారని వ్యవసాయ అధికారులు అంచనా వేశారని పేర్కొన్నారు. నెలవారీగా యూరియాను అందిస్తున్నామని జిల్లా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో 21 వేల 581 మెట్రిక్ టన్నుల యూరియా మార్కెట్లో ఉందని పేర్కొన్నారు. కొత్తగా వేసే సాగు బడికి 65 టన్నుల యూరియా అవసరము పడుతుందని తెలిపారు. రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎవరికి ఇబ్బందులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. పెద్దపల్లి నుండి ఇతర ప్రాంతాలకు యూరియా తరలిపోకుండా నాలుగు చెక్‌పోస్ట్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటివరకు 65 నుండి 70 శాతం యూరియా ను రైతులు వినియోగించుకున్నారని తెలిపారు. రామగుండంలో ఉన్న ఎరువుల ఫ్యాక్టరీ 78 రోజులుగా మూతపడి ఉందని దానిని సరిచేసి తెరిపించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి లేదా అని అన్నారు. తెలంగాణకు నష్టంజరుగుతోందని ఎంపీలు పార్లమెంటులో ప్రశ్నించిన స్పందించడం లేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీలు, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి కేంద్ర మంత్రి జేపీ నడ్డాను కలిసి యూరియా అందించాలని అడిగిన కేంద్రం స్పందిం చకపోవడం హాస్యాస్పదమన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ఏమి మాట్లాడుతున్నారో అర్థం అయ్యే పరిస్థితి లేదని పేర్కొన్నారు. తెలంగాణకు యూరియా కావాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ ల నిరసనకు ప్రియాంక గాంధీ మద్దతు పలికి తెలంగాణకు యూరియా ను అందించాలని కోరారని పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడే మాటల్లో స్పష్టత లేదని యూరియా ఇచ్చిన వారికి మద్దతు ఇస్తామని తెలపడం సిగ్గుచేటని యూరియా కృత్రిమ కొడతాను సృష్టించేది బి ఆర్ ఎస్ నాయకులు అని పేర్కొన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కేటీఆర్ చెంప చెల్లుమనిపించే విధంగా సమాధానం ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సాయిరీ మహేందర్, దామోదర్ రావు, అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, గాజుల రాజమల్లు, ఉస్తేం గణేష్, అమీర్శెట్టి రాజలింగం, పన్నాల రాములు, అమీరి శెట్టి తిరుపతి, ముత్యాల రవీందర్, పళ్ళ సురేష్, కల్లెపెల్లి జానీ తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:




శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ సూచించారు. రామగుండం కమిషనరేట్‌లో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని అన్ని వర్గాల మత పెద్దలతో గణేష్ చతుర్థి, మిలాద్‌ఉన్‌నబీల పండుగల దృష్ట్యా శాంతి సంక్షేమ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ గత సంవత్సరం రామగుండం కమిషనరేట్ పరిధిలో మొత్తం 4786 ఇందులో మంచిర్యాల జోన్ పరిధిలో 2316, పెద్దపెల్లి జోన్ పరిధిలో 2476 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సంవత్సరం వినాయక విగ్రహాల ఏర్పాటు పెరిగే అవకాశం ఉందన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడంచేస్తామని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయత్ర సాఫీగా సాగేలా రూట్ మ్యాప్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తామన్నారు. గణపతి మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి ఒక్క గణపతి మండప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలన్నారు. గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి నిరంతరనిఘా ఉంటుందన్నారు. కొంతమంది సోషల్‌మీడియా ద్వారా అసత్య ప్రచారాలు పుకార్లు ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టే అవకాశం ఉందని ప్రజలు వాటి పోస్టులను చూసి సంయమనం పాటించాలని, నిజామా, అబద్ధమా అని స్థానిక పోలీస్ వారిని అడిగి తెలుకోవాలని అన్నారు. ఏలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే డయల్ 100, కమీషనరేట్ కంట్రోల్ రూం 8712656597 కానీ లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు. సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలు జరిగేలాగా లా అండ్ ఆర్డర్ సమస్యకు కారణం అయితే అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిపి హెచ్చరించారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, మంచిర్యాల ఎసిపి ఆర్.ప్రకాష్, జైపూర్ ఎసిపి ఎ.వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఎసిపి రవికుమార్, ఎఆర్ ఎసిపి ప్రతాప్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, భీమేష్, ఇతర వింగ్స్ ఇన్స్పెక్టర్లు, పీస్ కమిటీ సభ్యులు, అన్ని మతల పెద్దలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

గోదావరిఖని, ప్రభాతవార్త:



పరిరక్షణ మనందరి బాధ్యత అని రామగుండం ఎమ్మెల్యే సతీమణి అన్నారు. గోదావరిఖనిలోని కృష్ణవేణి విద్యా సంస్థల ఆధ్వర్యంలో గో గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మంజూల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు. గ్రీన్ ఇండియా క్లీన్ ఇండియా, ఏక్ పేడ్ ఏక్ జీవన్, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు నినాదాలతో ర్యాలీ కొనసాగించారు. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే సతీమణి పాల్గొని ఈ సందర్భంగా మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ హితానికి ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీవాణి కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



శ్రీవాణి జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థినులు హుషారుగా, ఉల్లాసంగా కేరింతలతో నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ ఫ్రెషర్స్ డే వేడుకలను జరుపుకున్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురీని అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ లయన్ డాక్టర్ రేకులపల్లి విజయ, శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్ల కు లోను కాకుండా శ్రద్ధగా చదివి తల్లి తల్లిదండ్రులకు కళాశాలకు పేరు తీసుకురావాలని సూచించారు. లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని అన్నారు. కళాశాల టాపర్లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీజీ ప్రిన్సిపల్ బండారి కమలాకర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలసాని శ్రీనివాస్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా తాండ్ర సదానందం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా తాండ్ర సదానందం ఎన్నికయ్యారు. ఈ నెల 20 నుంచి 22 వరకు హైదరాబాద్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా గాజుల రామారంలో జరిగిన సిపిఐ రాష్ట్ర 4వ మహాసభల్లో రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా తాండ్ర సదానందం ను ఎన్నుకున్నారు. తనను రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకున్న రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. చిన్న నాటి నుంచి కమ్యూనిస్ట్ పార్టీ, ప్రజా సంఘాలలో పని చేస్తూ అంచెలంచెలుగా ఎదిగి పెద్దపల్లి జిల్లా కార్యదర్శిగా పని చేస్తూ అనేక ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ సిపిఐ పార్టీని జిల్లాలోని వివిధ మండలాల్లో నిర్మాణం బలోపేతం చేస్తున్న తరుణంలో రాష్ట్ర నాయకత్వం గుర్తించి నవ యువతరానికి పెద్ద పీట వేస్తున్న సందర్భంలో పెద్దపల్లి జిల్లా ఉద్యమ స్ఫూర్తిని గుర్తించి రాష్ట్ర కార్యవర్గంలో అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీని, ప్రజా సంఘాలను మరిన్ని ప్రజా ఉద్యమాలకు రూపకల్పన చేసి ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు.

## 26న విదేశాల్లో ఉపాధి అవకాశాలపై కలెక్టరేట్‌లో అవగాహన సదస్సు

జిల్లా పరిశ్రమల అధికారి ఏ.కీర్తి కాంత్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఈ నెల 26న విదేశాల్లో ఉపాధి అవకాశాలపై కలెక్టరేట్ లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని జిల్లా పరిశ్రమల అధికారి ఏ.కీర్తి కాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) ద్వారా రాష్ట్ర యువతకు సురక్షితమైన చట్టబద్ధమైన విదేశీ ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని అన్నారు. టామ్ కామ్ విదేశీ నియామకదారులతో అనుసంధానం చేసి, అవసరమైన డాక్యుమెంటేషన్, శిక్షణ, ప్లేస్‌మెంట్ వంటి సదుపాయాలు అందిస్తోందని తెలిపారు. జపాన్‌లో ప్రస్తుతం నర్సింగ్ కేర్ (146 లక్షలు వార్షిక ప్యాకేజ్), జర్మనీలో ఎలక్ట్రిషియన్ (32.7634.80 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇజ్రాయెల్ లో కన్స్ట్రక్షన్ వర్కర్(19.20 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఫిజీలో ఫిట్టర్/ఎలక్ట్రిషియన్/సర్వీస్ టెక్నీషియన్ (610 లక్షలు వార్షిక ప్యాకేజ్) గ్రీస్‌లో హౌస్‌కీపింగ్/వెయిటర్/ఎలక్ట్రిషియన్/మేసన్ (12 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇతర అవకాశాలు పోర్చుగల్, యుఏఈ దేశాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈనెల 26న పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో టామ్ కామ్ ద్వారా విదేశాలలో ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకొని టామ్‌కామ్‌లో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. టామ్‌కామ్‌కి దరఖాస్తు చేసుకోవడానికి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం, గది నెంబర్ 231లో ఈ నెల 26 వరకు సంప్రదించాలని జిల్లా పరిశ్రమల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ముగిసిన జూలపల్లి మండల స్థాయి ఎస్‌జిఎఫ్ పోటీలు

జూలపల్లి, ప్రభాతవార్త:



ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలలో భాగంగా శనివారం జూలపల్లి మండల స్థాయి బాలుర కు కోకో, వాలీబాల్, కబడ్డీ అథ్లెటిక్ లలో ఎంపిక పోటీలను నిర్వహించడం జరిగింది. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు సుల్తానాబాద్ జోనల్ లెవెల్ లో జరిగే క్రీడా పోటీలలో పాల్గొనడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా యువజన క్రీడా అధికారి సురేష్, పెద్దపల్లి జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం జనరల్ సెక్రటరీ దాసరి రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు మహేందర్, శ్రీనివాస్, నాగరాజు, బాలుర పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ఎంఈ ఓ సరస్వతి స్నాక్స్ అందజేయడం జరిగింది.

## ఎన్నికల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన ఉండాలి

ఆదర్శ ప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్



**చొప్పదండి ప్రభాతవార్త,** విద్యార్థులకు ఎన్నికల నిర్వహణపై విద్యార్థి దశ నుండి పూర్తిస్థాయిలో అవగాహన తప్పకుండా కలిగి ఉండాలని ఆదర్శ పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్ సూచించారు ఈ మేరకు మండల పరిధిలోని రుక్మాపూర్ లోని ఆదర్శ పాఠశాల కళాశాలలో విద్యార్థులకు ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటు హక్కును వినియోగించు కోవడం ఏ విధంగానో మాకుపోలింగ్ ద్వారా విద్యార్థులకు వివరించారు ఈ సందర్భంగా విద్యార్థులు పిఓ, ఏపీవో, ఓపిఓ తదితర బాధ్యతలను నిర్వ హించగా విద్యార్థులు క్యూ పద్ధతిని పాటించి ఓటు హక్కును వినియోగించు కున్నారు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఓం ప్రసాద్ రమేష్ శ్రీకాంత్ అంజాద్ అలీ ఎన్నికల ప్రక్రియలో క్రియాశీలక బాధ్యతలను నిర్వ హించారు ఈ కార్యక్రమంలో ఆదర్శ ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## గిఫ్ట్ ఆర్టికల్స్, జనరల్ స్టోర్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

అధ్యక్షులు బొడుగే అజయ్ కుమార్



**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణం లోని గిఫ్ట్ ఆర్టికల్, జనరల్ స్టోర్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొడిగె అజయ్ కుమార్ తన సంఘ సభ్యులతో కలిసి ఎస్సై నరేష్ రెడ్డికి ఫిర్యాదు చేశారు తాము తయారు చేసే ఫోటో ఫ్రేములు నాణ్యతతో కూడుకొని ఉన్నాయని నాసిరకం ఫోటోగ్రఫీ ప్రేమలను గిఫ్ట్ ఆర్టికల్ జనరల్ స్టోర్ నిర్వాహకులు అమ్ముతూ వినియోగదారులను మోసాలకు పాల్పడుతున్నారని ఫిర్యాదులు తెలిపారు అవి నాణ్యతతో ఉండడం లేదని తక్కువ ధర ఉండడంతో వినియోగదారులు వాటిని విక్రయిస్తున్నారని దానితో తాము జీవనోపాధి కోల్పోతున్నామని తెలిపారు వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ నాయకులు సామల కిషోర్ సిరిపురం శ్రీనివాస్ సింహాచలం విశ్వమోహన్ శివ పలువురు నాయకులు పాల్గొన్నారు

## మండపాలలో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా అగ్నిమాపక అధికారి ఎం శ్రీనివాసరెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** వినాయక మండపాలలో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు తప్పకుండా తీసుకోవాలని జిల్లా అగ్నిమాపక అధికారి ఎం శ్రీనివాసరెడ్డి కోరారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మండపాలలో ఎక్కువగా విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుందని అన్నారు ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా పకడ్బందీచర్యలను నిర్వాహకులు చేపట్టాలని అన్నారు మండపంలో కరెంటు వైర్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు వినాయకుని విగ్రహం చుట్టూ తక్షణం మండే స్వభావం ఉండే వస్తువులను ఏవి ఉంచవద్దని తెలిపారు నిమజ్జనం రోజు తప్పకుండా విద్యుత్ వైర్లు తాకకుండా జాగ్రత్తలను తీసుకోవాలని అన్నారు ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఏవైనా సందేహాలు ఉంటే తమ అగ్నిమాపక సిబ్బందిని సంప్రదించాలని కోరారు

## గణేష్ మండపాల అనుమతుల పేరిట ఆంక్షలు తగవు

బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ



**చొప్పదండి ప్రభాతవార్త,** రాష్ట్ర ప్రభుత్వం వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వారిపై అనుమతులు తీసుకోవాలంటూ విధిస్తున్న ఆంక్షలు సిగ్గుచేటని బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం ప్రభుత్వాలు హిందువుల ఐకమత్యంను దెబ్బతీయాలనే కుట్రతో పోలీస్ స్టేషన్లో గణేష్ మండప నిర్వాహకులు అనుమతులు తీసుకోవాలని వారి ఖర్చుతోనే ప్రభుత్వ నిబంధనలకు సంబంధించిన ఫ్లెక్సీలు ప్రదర్శించు కోవాలని విద్యుత్ అధికారుల అనుమతులు, డిజె లకు అనుమతులు తీసుకోవాలని ఇబ్బందులకు గురి చేస్తూ క్రమంగా హిందువులను వారి ఉత్సవాలు జరుపు కోకుండా దూరం చేసేవిధంగా చేయడాన్ని బిజెపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు. ఏ ఇతర వర్గాలకు వారి పండగలకు లేని ఆంక్షలు కేవలం హిందువులకే ఎందుకని హిందువుల ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వం హిందువులు ఐకమత్యంగా జరుపుకునే ఉత్సవాలను వారికి దూరం చేసే ప్రయత్నంలో భాగమే ఈ ఆంక్షలని, రాబోయే బిజెపి ప్రభుత్వంలో అన్ని జి.ఓ లను రద్దు చేసి స్వేచ్ఛగా హిందువులు పండుగలు జరుపుకునే రోజు దగ్గరలోనే ఉందని ఆయన అన్నారు.

## జనహిత పాదయాత్రను విజయవంతం చేయండి

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను తెలుసు కొని పరిష్కరించే దిశగా కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన జనహిత పాద యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొండగట్టు ఆలయ ఉత్సవ సమితి చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి కోరారు ఈ మేరకు చొప్పదండి మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు మహిళలు గంగాధరలో నిర్వహించే సమావేశానికి తరలిరావాలని పిలుపునిచ్చారు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ఈ పాదయాత్రలో పాల్గొంటారని ఈ పాద యాత్రను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్నారని తెలిపారు ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలతో పాటు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు వివేక్ వెంకటస్వామి లతోపాటు పలువురు కార్పొరేషన్ల చైర్మన్లు పాల్గొంటారని తెలిపారు గడప గడప నుండి పాదయాత్రకు తరలిరావాలని కోరారు

## జనహిత పాదయాత్రను విజయవంతం చేయాలి

**6 వేల మందితో భారీ పాదయా ఉప్పర మల్యాల నుండి మధుర నగర్ చౌరస్తా వరకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**గంగాధర,ప్రభాత వార్త:** గంగాధర మండలంలో ఈనెల 24వ తేదీన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ జనహిత పాదయాత్రను విజయవంతం చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పిలుపునిచ్చారు ఈ సందర్భంగా గంగాధర మండలం ఉప్పర మల్యాల మధుర నగర్ చౌరస్తా వరకు నిర్వహిస్తున్న పాదయాత్ర రూట్ ను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరువేల మందితో భారీ ఎత్తున పాదయాత్ర నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు అలాగే మధుర నగర్ చౌరస్తాలో నిర్వహిస్తున్న రోడ్ షోలో మీనాక్షినటరాజన్ మంత్రులు మాట్లాడతారని ఈ పాదయాత్రను విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు జహిత పాదయాత్రను విజయవంతం చేయలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు బాధ్యత తో పనిచేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పిలుపునిచ్చారు.



# చొప్పదండి వార్త



## సైనిక్ స్కూల్లో ముగిసిన రోబోటిక్ శిక్షణ శిబిరం

చొప్పదండి ప్రభాతవార్త,




మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని సాంఘిక సంక్షేమ శాఖ సైనిక్ పాఠశాలలో రోబోటిక్ శిక్షణ శిబిరం ముగిసిందిఈ మేరకు సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న "రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ శిక్షణవిజయవంతంగా ముగిసిందని ప్రిన్సిపాల్ కాళహస్తి తెలిపారు ఇప్పటివరకు 347 పాఠశాలలు 56,218 విద్యార్థులు రోబోటిక్స్ శిక్షణ పొందారు అని తెలిపారు. తెలంగాణలో రోబోటిక్స్ విద్యకు మార్గదర్శకంగా నిలుస్తున్న సోహం అకాడమీ విద్యార్థుల అభివృద్ధికి నూతన అవకాశాలను!! అందిస్తోంది అని అన్నారు ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ జి. కాళహస్తి, సీనియర్ వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ప్రమోద్ రాజు , శివాని దినేష్ ట్రైనర్స్,మహేష్ మెంటర్ టీచర్, సీనియర్ అధ్యాపకులు వి.లింగయ్య,సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## వరద కాలువలో నీటి ఉధృతిని పరిశీలించిన అధికారులు

మల్యాల, ప్రభాతవార్త



ఇందిరమ్మ వరద కాలువ కు విడుదల చేసిన నీటి ఉధృతిని శనివారం నీటిపారుదల శాఖ అధికారులు పరిశీలించారు, ఈ సందర్భంగా ఇరిగేషన్ ఎస్, ఈ రమేష్, డిప్యూటీ ఈఈ తిరుపతి, అసిస్టెంట్ ఇంజనీర్ అరుణ్ కుమార్ లు మండలంలోని రాంపూర్ పంప్ హౌస్ నుండి నూకపల్లి వరకు గల బిడ్జిలు, వరద కాలువ లోప్రవహిస్తున్న నీటిని పరిశీలించారు, కాల్వ లో నీటి ఉధృతి ఎక్కువగా ఉన్నందున ముఖ్యంగా పశువుల కాపరులు, గొర్రె కాపరులు, చేపల వేటకు వెళ్లేవారు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు,

## ఉత్తమ ఎస్ఐ నరేష్ కుమార్ కు ప్రశంస పత్రం అందించిన ఎస్పీ

మల్యాల, ప్రభాతవార్త




జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం జరిగిన నెలవారి నేర సమీక్ష సమావేశంలో మల్యాల ఎస్ఐ ఎ ,నరేష్ కుమార్ ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభి నందించారు, మల్యాల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వ హిస్తున్న నరేష్ కుమార్ స్టేషన్లో అన్ని విభాగాలలో జిల్లాలోనే ఉత్తమ ప్రతిభ కనబరిచి నందుకు గాను ఉత్తమ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా ఎస్పీ ఈ సందర్భంగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు,

# రూరల్ మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

**-వేములవాడ రూరల్ మండల బిజెపి అధ్యక్షులు పరమేష్**
**సమస్యలు పరిష్కరించాలనీ తాసిల్దార్‌కు వినతిపత్రం**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:





వేములవాడ రూరల్ మండలంలో పలు సమస్యలు పరిష్కరించాలని వేములవాడ రూరల్ బిజెపి నాయకులు రూరల్ తాసిల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ 2018లో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం మల్లారం అచ్చన్నపేట గ్రామాలను కలుపుతూ మర్రి పెల్లి మీదుగా రోడ్డు పనులు ప్రారంభించి మధ్యలోనే ఆపివేసిన పనులను పూర్తి చేయాలని, అక్కడ ఇండ్లు, భూమి కోల్పోతున్న గ్రామస్తులకు తక్షణమే పరిహారం ఇచ్చి రోడ్డు పనులను ప్రారంభించాలని కోరారు .అదేవిధంగా చెక్కపల్లి నుండి వట్టెంల వరకు లింకు రోడ్డు పనులను పూర్తి చేయాలని బొల్లారం హనుమాజీపేట లింగంపల్లి మల్లారం జయవరం గ్రామాలలో నిర్మించిన చెక్ డ్యాం పనుల్లో కాంట్రాక్టర్ నిరక్ష ్యం వల్ల వరదలు వచ్చిన ప్రతిసారి పంట భూమి కొట్టుకపోవడం జరుగుతుందనీ, చెక్ డ్యాములకు రిటర్నింగ్ వాల్ నిర్మించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత ప్రభుత్వం ఇచ్చిన ఆరు గారంటీలను పూర్తిస్థాయిలో రూరల్ మండలంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అల్లాడి రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్ ప్రధాన కార్యదర్శులు తోటా శేఖర్ వనపర్తి పరశురాములు రూరల్ మండలంలోని గ్రామాల బూత్ అధ్యక్షులు ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

# వేములవాడ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఎన్నికలను శనివారం రోజున నిర్వహించారు. అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షులుగా రాగుల ప్రశాంత్, ఉపాధ్యక్షులుగా మోత్కుపల్లి నవీన్, ప్రధాన కార్యదర్శిగా లక్కే సాగర్, కోశాధికారిగా వాసాల రాజు గౌరవాధ్యక్షులుగా భోగ శ్రీధర్ లను ఎన్నుకోవడం జరిగిందని యూనియన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాగుల ప్రశాంత్ మాట్లాడుతూ యూనియన్ అధ్యక్షుడిగా రెండోసారి అవకాశం కల్పించినందుకు యూనియన్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ, ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు బాధ్యతగా అనుక్షణం అందుబాటులో ఉంటానని, యూనియన్ ఎదుగుదలకు రాష్ట్ర నాయకత్వ సూచనల మేరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తానని, ప్రతి జీవితంలో జరిగే మధుర జ్ఞాపకాలను కనుల ముందు కనిపించే విధంగా అద్భుతమైన చిత్రాలు చిత్రీకరించే ఫోటోగ్రాఫర్ల యొక్క జీవన విధానంపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపడం కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో తన వంతు బాధ్యతగా ముందుకెళ్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షఫీ, ఆకుల రాజు, బోగ మనోహర్, జింక శ్రీధర్, గంగిశెట్టి అనిల్, పురాణం నరేష్, భీమా అరుణ్ కుమార్, గొట్టె శ్రీనివాస్, రాగుల రామకృష్ణ, పసుల నరేష్, జింక అశోక్, నేరెళ్ల రాము, తాటకళ్ళ శ్రీనివాస్, గంధం అంజి, కస్తూరి సూర్యనారాయణ, శ్రావణ్, ప్రశాంత్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

---

# రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తుంది

**-బిజేపి మండల శాఖ అధ్యక్షులు కర్ణవత్తుల వేణుగోపాల్**

రుద్రంగి ప్రభాత వార్త:



కేంద్ర ప్రభుత్వం పంపించిన యూరియాను కాంగ్రెస్ ప్రభుత్వం బ్లాక్ లో అమ్ముకొని రాష్ట్రంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని బీజేపి మండల శాఖ అధ్యక్షులు కర్ణవత్తుల వేణుగోపాల్ విమర్శించారు. శనివారం రుద్రంగి మండల కేంద్రంలో బిజేపి మండల శాఖ అధ్యక్షులు కర్ణవత్తువేణుగోపాల్ అధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, బీజేపీ నాయకులు గ్రామ సమస్యలు, రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ర్యాలీగా వెళ్లి తాసీల్దార్ పుష్పలతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుద్రంగి బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కర్ణావత్తుల వేణు ఆధ్వర్యంలో గ్రామ సమస్యలపై అలాగే రాష్ట్రంలో రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇందిరాచౌక్ నుండి తహాశీల్దార్ కార్యాలయం వరకు కాలినడకన ర్యాలీగా వెళ్లి తహాశీల్దార్ పుష్పలత కు వినతిపత్రం అందజేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ. కేంద్ర బిజెపి ప్రభుత్వం పంపించిన యూరియాను కాంగ్రెస్ ప్రభుత్వం బ్లాక్ లో అమ్ముకొని రాష్ట్రంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. రుద్రంగి బస్టాండ్ లో అంగడి బజార్ లో పలు విధుల్లో విద్యుత్ దీపాలు వెలగడం లేదని అలాగే ఇందిరా చౌక్ లో అంగడి బజార్ లో పబ్లిక్ టాయిలెట్స్ లేక ప్రయాణికులు గ్రామస్థులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. రైతులు ధాన్యం అరబోయడనికి అనువైన స్థలం లేక రోడ్లపై పంట పొలాల్లో ధాన్యం ఆరబెట్టి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు వేసిన సిసి రోడ్లలో నాణ్యత లోపించిందని అన్నారు. సురమ్మ ప్రాజెక్ట్ లో భూమీ కోల్పోయిన కొంత మందికి ఇంకా నష్టపరిహారం అందలేదని అన్నారు. నత్తనడకన సాగుతున్న సురమ్మ పనులను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు నిరందించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒడిపోతామనే భయంతో రిజర్వేషన్ సకు చెప్పి కాంగ్రెస్ పప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గ్రామ సమస్యలపై స్పందించి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పడాల గణేష్, అశోక్ రెడ్డి, బోయ నర్స రెడ్డి, గండి శ్రీనివాస్, శ్రీహరి, నర్సింగరావు, గంగాధర్, శ్రీదర్, వెంకటేష్, నరేష్, సంజయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

---

# వేములవాడ వార్త

## శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

**-వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్**
**-గణపతి మండప నిర్వాహక సభ్యులతో సమావేశం**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండల పరిధిలో గణపతి నవరాత్రి ఉత్స వాలను ప్రశాంత వాతావర ణంలో జరుపుకోవాలని వేముల వాడ రూరల్ సీఐ శ్రీనివాస్ అన్నారు రూరల్ మండలంలోని గణేష్ మండప నిర్వాహకుల తో శనివారం సమావేశం నిర్వహిం



చారు ఈ సందర్భంగా వేములవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ...... ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సదుద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం చేస్తామని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయత్ర సాఫీగా సాగేలా పర్యవేక్షిస్తామన్నారు. గణపతి మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి ఒక్క గణపతి మండప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి. గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి నిరంతర నిఘా ఉంటుంది. 24..7 నిరంతరం ప్రతి విగ్రహం వద్ద ఇద్దరు తప్పనిసరిగా ఉండాలి. పాయింట్ బుక్ ఏర్పాటు చేస్తాం, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుంది అన్నారు. మండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రాలు నిర్వహించకూడదు. అలాగే జూదాన్ని నిర్వహించరాదు. బలవంతపు చందాలు తీసుకోరాదు. గణేశుని మండపాల వద్దకు మద్యం సేవించి రాకుండా కమిటీ నిర్వాహకులు చూసుకోవాలి. ప్రతి మండపం వారు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకూడదు. తప్పనిసరిగా విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి, అనుమతి లేకుండా మండపాలకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయకూడదు. విద్యుత్ కనెక్షన్లు, లైట్ల ఏర్పాటుకు నాణ్యమైన వైర్లను, పరికరాలను వినియోగించాలి మరియు ప్రమాదము జరగకుండా చూసుకోవాలి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల చుట్టూ ప్రక్కల నిమజ్జనం వెళ్లే దారులలో ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా ఉండేలాగా ముందుగానే చూసుకోవాలనీశోభాయాత్ర సమయంలో పోలీస్ వారికీ శాంతి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో వేములవాడ రూరల్ ఎస్ ఐ అంజయ్య మరియు గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

---

# సనుగుల సింగిల్ విండో కార్యాలయంలోరైతులకు టోకెన్లు వారిగా యూరియా బస్తాల పంపిణీ

చందుర్తి, ఆగస్టు 23: ప్రభాత వార్త:

చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో శనివారం రైతులకు టోకెన్లను జారీ చేసి యూరియా బస్తాల ను సరఫరా చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారిని అనూష మాట్లాడుతూ సనుగుల సొసైటీకి 225 బస్తాల యూరియా రాగ రైతులకు టోకెన్ల వారిగా ఎకరాకు ఒకటి, రెండు యూరియా బస్తాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల పహారాలో యూరియా పంపిణీ చేశారు. కొంతమంది రైతులు క్యూ లైన్ లో ఉన్నప్పటికీ యూరియా బస్తాలు దొరకకపోవడంతో నిరాశకు గురై వెనుతిరిగారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలి

**లబ్ధిదారుల ఎంపిక వేగవంతం చేయాలి గృహ నిర్మాణ సంస్థ సమీక్షలో కలెక్టర్**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, ఆ దిశగా లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ పథకం అమలు పై శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హౌసింగ్, ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పైలెట్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నూరుశాతం పూర్తి చేయాలని, గృహ ప్రవేశాలకు సిద్ధం చేసేలా చూడాలని సూచించారు. జిల్లాలో 3499 ఇండ్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని, తుది దశకు చేరేలా లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలన్నారు. పూర్తయిన ఇల్లు ప్రారంభిం చేలా చూడాలన్నారు. పద్మనగర్, హుజురాబాద్, జమ్మికుంటలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాన్ని సమీక్షించారు. ఇక్కడ మౌలిక వసతులు త్వరితగతిన పూర్తి



చేయాలని మున్సిపల్, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఇళ్ల స్థలం లేకుండా ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు కోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ రాజేశ్వర్, ఆర్ అండ్ బి ఈఈ నరసింహ చారి, డి.ఈ శ్రీకాంత్, ఏ.ఈ రాజశేఖర్ పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

**విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబీ పండుగ నేపథ్యంలో శాంతి కమిటీ సభ్యులతో, ఏర్పాట్లపై అధికారులతో కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మున్సిపల్, విద్యుత్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో నగరంలో లోలెవెల్ లో ఉన్న విద్యుత్ తీగలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గణేష్ నిమజ్జనానికి వెళ్లే రూట్లలో విద్యుత్ తీగల విషయంలో ఆ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రూట్ క్లియరెన్స్ సమర్పించాలని అన్నారు. వేడుకల కోసం లైటింగ్, శానిటేషన్, బ్లీచింగ్ వంటి పనులను మున్సిపల్ ఆధ్వర్యంలో పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో వైద్యాధికారులు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో షిఫ్ట్ ల వారీగా ఈతగాళ్లను, బోట్ లను ఏర్పాటు చేయా



లన్నారు. కంట్రోల్‌రూమ్‌ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక, మైనింగ్, ఆర్‌అండ్‌బి తదితర శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్‌ఉల్‌నబి పండుగలకు ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వినాయక నిమజ్జనం రోజున సాధ్యమైనంత త్వరగా విగ్రహాలను నిమజ్జన ఉత్సవానికి తరలించాలని కోరారు. విగ్రహాలను నిమజ్జనానికి తరలించే రూట్లలో పూర్తిస్థాయి మరమ్మతులు చేయాలని అధికారులను కోరారు. ముఖ్యంగా మునిసిపల్, ఎలక్ట్రిసిటీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఆ శాఖల సిబ్బందిని షిఫ్టుల వారీగా విధుల్లో ఉంచాలని అన్నారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఉంటుందని, మిలాన్ ఉల్ నబి వేడుకలకు



ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ఈసారి నగరంలో సుమారు 3300 గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. నిర్వాహకులు పోలీస్ వెబ్సైట్లో గణేష్ మండపం పూర్తి వివరాలు నమోదు చేయాలని, తద్వారా వారికి తగిన సేవలు అందుతాయని తెలిపారు. నిమజ్జన ప్రాంతాలైన మనకొండూర్, కొత్తపల్లి, చింతకుంట చెరువుల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని, డ్రైవర్లు, మెకానిక్, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుతామని తెలిపారు. ప్రత్యేకంగా రాత్రి సమయాల్లో మండపాల నిర్వాహకులు అందుబాటులో ఉండాలని సూచించారు. పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకొనిఅధికారులకు సహకరించాలని కోరారు. ఈసమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలకు జాతీయ అవార్డు

**కరీంనగర్ రూరల్ , ప్రభాతవార్త:**




ఏక్‌ఉపదేశ్ మీడియా వారు జాతీయస్థాయిలో నిర్వహించిన రవీంద్రనాథ్ ఠాగూర్ జాతీయ అవార్డు 2025లో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ పిజి కళాశాలకు రీజినల్ అకడమిక్ ఎక్సలెన్స్ 2025 జాతీయ అవార్డుని కైవసం చేసుకుందని కళాశాల కరెస్పాండంట్ వి రవీందర్ రెడ్డి తెలిపారు. రెండు నెలల క్రితం అవార్డు కేటగిరిలో నామినేషన్ కాగా కళాశాల భోదనా పద్ధతులు, బోధనా సిబ్బంది శాతంతో పాటు గత మూడు సంవత్సరాల ఉత్తీర్ణత శాతం, ప్లేసెమెంట్స్, ప్రయోగశాలలు, లైబ్రరీ తదితర అంశాలలో పరిగణనకు తీసుకొని అల్ఫోర్స్ కళాశాలకు జాతీయ అవార్డు ప్రకటించారని తెలిపారు. శుక్రవారం హైద్రాబాద్ లోని నియో కన్వెన్షన్, జన్వాడలో ఏక్ ఉపదేశ్ మీడియా ప్రతినిధులు కళాశాల కరెస్పాండంట్ రవీందర్ రెడ్డికి అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శనివారం కరీంనగర్ అల్ఫోర్స్ కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో రవీందర్ రెడ్డినీ ప్రిన్సిపాల్, వైస్‌ప్రిన్సిపల్స్, అధ్యాపక బృందం, కళాశాల విద్యార్థినులు ఘనంగా సత్కరించారు.

## పరిసరాల సుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలి

**డాక్టర్ శ్రవణ్ కుమార్**

**శంకరపట్నం, ప్రభాతవార్త:**



పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటిస్తే సీజనల్ వ్యాధులు ధరిచేరవని శంకరపట్నం మండల వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ తెలిపారు. డ్రై డే సందర్భంగా శనివారం తాడికల్ గ్రామంలో వీధి వీధినా తిరిగి ప్రజలకు జ్వరాలు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలుపుతూ శుభ్రతపై అవగాహన కల్పించారు. వర్షాలు అధికంగా ఉన్నందున వర్షపు నీరు నిలిచి దోమలు, ఈగలు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. కావునా ఇంటి పరిసరాల చుట్టు శుభ్రత పాటించాలని సూచించారు. రోజు వారీగా వాడే నీటిని నిల్వ ఉంచుకోకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. తాగే నీటిని వేడి చేసి చల్లార్చుకుని తాగాలని తెలిపారు. ఆకస్మికంగా జ్వరం జలుబు కాళ్ల నొప్పులు తలనొప్పులు లక్షణాలు ఉన్నట్లయితే మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి రక్త పరీక్ష చేయించుకో గలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ ప్రభాకర్ డాక్టర్ శ్రావణి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్ సూపర్వైజర్ అనిల్ గ్రామ కార్యదర్శి హైమా కారోబార్ బోదెలు ఆశ వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు

**మంథని, ప్రభాతవార్త:**




తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును పిఆర్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షుడు కర్రు సురేష్ ఘనంగా శనివారం సన్మానించారు. ప్రతిష్టాత్మక ఇండియాస్ టాప్ 100 లో మోస్ట్ ఇంఫిలియన్షియల్ పీపుల్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ 2025 లో మంత్రి శ్రీధర్ బాబుకు చోటుదక్కడ సంతోషంగా ఉందని సురేష్ తెలిపారు. జ్ఞాపికతో అభినందన తెలియజేశారు. ఉపాధ్యాయుల సమస్యల గురించి మంత్రికి వివరించగా, మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందిస్తూ త్వరలో సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## మత్స్య కారుల సమస్యల ను పరిష్కరించండి

**మంత్రి వాకిడి శ్రీహరి కోరిన జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి**


**మంథని , ప్రభాతవార్త:**



మత్స్యకారుల సమస్యలను పరిష్కరించి వారిని అన్ని విధాలు ఆదుకో వాలని మత్స్యశాఖ మంత్రి వాకాడి శ్రీహరిని జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ మంథని అధ్యక్షులు పోతర వేణ క్రాంతి కుమార్ కోరారు. శనివారం హైదరాబాద్ లోని మంత్రి కార్యాలయంలో మత్స్యశాఖ మంత్రి వాకిడి శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసి మత్స్యశాఖ సమస్యల ను వివరించారు. మత్స్యకారులకు అందించాల్సిన చేప పిల్లలను ఇప్పటికే ఆలస్యం అయినా త్వరితగతిన నాణ్యమైన సైజ్ గల చేపపిల్లలను పంపిణీ చేయాలని కోరారు. అదే విధంగా మత్స్య కార్మికులకు కొత్త పథకాలను పెట్టి వారికి అండగా నిలవాలని మంత్రి ని కోరగ దానికి మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం రూ.123 కోట్ల రూపాయలు విడుదల చేస్తుందని ఈ సంవత్సరం నుండి వీలైనంత త్వరగా నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేస్తామని మత్స్యకార్మికులకు నూతన పథకాలకు రూపకల్పన జరుగుతుంది మంత్రి తెలిపినట్లు ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లిని సొసైటీ చైర్మన్ గోవిందరెడ్డి పరామర్శ

**మానకొండూరు, ప్రభాతవా ర్త:**



మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు రాజేశం (పౌల్) ఇటీవల మృతి చెందాడు. శనివారం కరీంనగర్ వాల్మీకి నగర్ లో ఎమ్మెల్యే కవ్వంపల్లిని మానకొండూర్ సొసైటీ చైర్మన్, కాంగ్రెస్ నేత నల్ల గోవిందరెడ్డి, జిల్లా నాయకులు పురుమల్ల శ్రీనివాస్, గోగూరి నరసింహారెడ్డి మాజీ ఎంపిటిసి గోసేశెట్టి సత్యం, మల్లారెడ్డి, మండల నాయకులు మాతంగి సహదేవ్, ఎండి ఇర్ఫాన్, కొండ్ర సురేష్, గుజ్జ ప్రభాకర్, పెరమళ్ళ మధు పరామర్శించి , రాజేశం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

# సిఐటియు మండల కార్యవర్గం ఎన్నిక

గొల్లపల్లి, ప్రభాతవార్త :




గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు గొల్లపల్లి మండల మహాసభల అధ్యక్షులు జంగిలి ఎల్లయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా జిపి యూని యన్ సిఐటియు జగిత్యాల జిల్లా అధ్యక్షులు, జిల్లా కోకన్వీనర్ కోమటి చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన మండల కమిటీ ని ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగా కలువాల లత, మండల అధ్యక్షులు గా జంగిలి ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి గా మాలోతు రాజు నాయక్, కోశాధికారి గా జెరిపోతుల అంజయ్య, ఉపాధ్యక్షులు గా ఎం.శేఖర్,ఎం.తిరుపతి, సహాయ కార్యదర్శిగా పి.మల్లేశం, ప్రచార కార్యదర్శి గా సి.హెచ్.సాయికుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలక పాత్ర పోషించేది గ్రామపంచాయతీల లో పనిచేసే పేద దళిత బలహీన వర్గాల చెందిన వారేనని ప్రభుత్వం గుర్తించాలన్నారు. 51 జీవో కు ముందున్న వారి పేర్లు ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 2020 వరకు ఉన్న వారి పేర్లు ఆన్లైన్లో నమోదు చేసి వారికి వేతనాలు చెల్లించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు జంగిలి ఎల్లయ్య సిఐటియు నాయకులు పాల్గొన్నారు

## నూతన నియామకం

ధర్మపురి,ప్రభాతవార్త:



టాటా మ్యాజిక్ యూనియన్ మండల అధ్యక్షునిగా వెంకటరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ధర్మపురి మండల టాటా మ్యాజిక్ అసోసియేషన్ కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రామయ్య పల్లెకు చెందిన కేతిరెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులుగా అర్షద్, కోశాధికారిగా నక్క సతీష్ ను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులందరూ అభినందించారు.

## ఉల్లాస్ కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేయాలి

ధర్మపురి,ప్రభాతవార్త:



నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ కార్యక్రమాన్ని సక్రమంగా కొనసాగేలా చూడాలని ఎంపీడీవో రవీందర్ అన్నారు. ఉల్లాస్ కార్యక్రమం పై ధర్మపురి పట్టణంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వివో లకు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీడీవో మాట్లాడుతూ 100 అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమానికి హాజరైన ఎంఈఓ సీతా లక్ష్మీ మాట్లాడుతూ అక్షరాస్యతతో పాటు ఆరోగ్య సంరక్షణ పై అవగాహన, కుటుంబ సంక్షేమం తదితర నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ పథకం లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఐకెపి ఎపిఎం ప్రవీణ్, మెప్మా ఏపీఎం జలంధర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలసి సహపంక్తి భోజనం

గొల్లపల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ప్రధానోపాధ్యాయులు సుంకరి రవి, ఉపాధ్యాయులు ప్రతిరోజు మధ్యాహ్నం విద్యార్థుల తో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేయడం వల్ల ప్రభుత్వం విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి ప్రత్యక్షంగా తెలుసుకోవచ్చని ప్రధానోపాధ్యాయులు అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునే విధానం, భోజనం చేసే విధానం పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతి ఒక్క విద్యార్థి వినియోగించుకోవాలన్నారు. విటమిన్ ,ప్రోటీన్స్ కలిగిన ఆకుకూరలు ,పప్పు ధాన్యాలు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు.



## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని రెవిన్యూ అధికారులకు వినతిపత్రం

ధర్మపురి, ప్రభాతవార్త:




సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందించారు. సిపిఎస్ విధానంతో పదవి విరమణ పొందిన ఉద్యోగులు ఆర్థికపరంగా ఇబ్బందులు పడాల్సి వస్తుందని, 61 ఏళ్ళు వచ్చేవరకు సేవలందించిన ఉద్యోగుల జీవితాలు చరమాంకాల్లో దుర్భర పరిస్థితులు ఎదుర్కోవడం చాలా బాధాకరమని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ బాధ్యులు బండి మహేష్, కాశెట్టి రమేష్, శీలం రాజేష్, బండి ప్రవీణ్,బక్క శెట్టి రవీందర్,మారంపల్లి రాజేష్, కాశెట్టి శ్రీనివాస్, కనపర్తి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గారం శ్రీ సాంబ శివుని సన్నిధిలో అమావాస్య పూజలు

**-భక్తుల భజన,అల్పాహారం**

బుగ్గారం ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం లోని సాంబుని గుట్ట ప్రాంతంలో గల సంతాన యుక్త శ్రీ సాంబ శివ నాగేశ్వరాలయం లో అమావాస్యను పురస్కరించుకొని ఆలయ కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి శివదీక్ష భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతాలతో శివ లింగానికి అభిషేకం చేశారు. భజనలు చేసి భక్తి కీర్తనలు ఆలపించారు. మంగళ హారతులు ఇచ్చి స్వామి వారిని ప్రత్యేకంగా కొలిచారు. అనంతరం పంచామృతాల తీర్థ ప్రసాదాలతో పాటు అల్పాహార విందును సామూహికంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గోశాల నిర్వాహకులు అగస్త్య మహరాజ్ అఘోర, ఆలయ అర్చకులు సాత్పడి రంగయ్య, ఆలయ కమిటి, శివదీక్షా భక్త బృందం సభ్యులు కటుకూరి ఆంజనేయులు, బొద్దుల లక్ష్మణ్, పెద్దన వేణి రాగన్న, తాడెపు లింగన్న, చుక్క గంగారెడ్డి, కూతురు పోచమల్లు, కొత్తపల్లి గంగాధర్, పరమాల చిలుకయ్య, కేతి గంగన్న తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## యూరియా కొరత తీర్చాలని బిజెపి ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం

ఎండపల్లి ప్రభాతవార్త:



మండలంలోని రైతులకు యూరియా కొరత తీర్చాలని బీజేపీ పార్టీ నాయకులు మండల కేంద్రంలో తహసిల్దార్ కు బిజెపి పార్టీ ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, కొమ్ము రాంబాబు ,మండల అధ్యక్షులు రావు హనుమంతరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు శనివారం వినతి పత్రం అందజేశారు. యూరియా కొరత తీర్చాలని డిమాండ్ చేస్తూ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో యూరియా కొరతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని రైతులకు సరిపడా యూరియాను తెప్పించి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని మండల వ్యవసాయ శాఖ అధికారులతో నానో యూరియా వాడకం పైన మండలంలోని రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని, అలాగే వ్యవసాయ శాఖ అధికారులు యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలిపోకుండా చూడాలని కోరారు, ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేడిపల్లి రాజశేఖర్, మండల ఉపాధ్యక్షులు గోపనవేని గంగాచలం మండల కార్యదర్శి మామిడిపల్లి రమేష్ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు దుర్గం రమేష్, బీసీ మోర్చా ఉపాధ్యక్షులు మెట్టుపల్లి సాగర్,సీనియర్ నాయకులు ఏలేటి భాస్కర్ రెడ్డి,బూత్ అధ్యక్షులు గంధం నారాయణ, మండల ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు వడుకాపురం ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రమణారావు జన్మదిన వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పెగడపల్లి సింగల్ విండో చైర్మన్ ఓరుగంటి రమణారావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ మండల పార్టీ శాఖ ఆధ్వర్యంలో శనివారం పెగడపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, మాదారపు కరుణాకర్ రావు, కోరు కంటి రాజేశ్వరరావు, బొమ్మన స్వామి, ఉప్పులంచ లక్ష్మణ్, నగవత్ తిరుపతి నాయక్, నాగుల రాజశేఖర్ గౌడ్, చిందం తిరుపతి, మడిగల తిరుపతి, కాసెట్టి వీరేశం, నరేష్, బోగ లక్షీ ్మనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణ మత్తు పదార్థాలపై అవగాహన

గొల్లపల్లి, ప్రభాతవార్త:

పారిశుధ్య నిర్వహణ, మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై తెలంగాణ సాంస్కృతి సారథి (జగిత్యాల) కళాబృందం చే శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని లక్షీ ్మపూర్, భీమ్రాజు పల్లి, రంగధాముని పల్లి గ్రామాలలో పరిశుభ్రత, మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు. వర్షాకాలంలో నీటి నిల్వలు ఉండకుండా ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు దాని వల్ల అనారోగ్యాల బారిన పడకుండా జాగ్రత్తపడవచ్చని పాటల రూపంలో వివరించారు. యువత ఎక్కువగా మద్యపానం,మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని దానివల్ల భవిష్యత్తు అంధకారం అవుతుందని అలాంటి చెడు అలవాట్ల చేసుకోకుండా చూడాల్సిన బాధ్యత వారి తల్లిదండ్రులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, నాయకులు, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# ఎరువుల కొరతపై కన్నెర్రజేసిన బీఆర్ఎస్

### వందలాది మందితో రోడ్డుపై బైఠాయింపు
### రైతులను చెప్పుల పాలు చేస్తున్న ప్రభుత్వం

చిగురుమామిడి, ప్రభాత వార్త:






చిగురుమామిడి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలన పనితీరుకు నిరసనగా శుక్రవారం రోజున చిగురుమామిడి బస్టాండ్ ఆవరణలో వందలాది మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షులు మామిడి అంజయ్యతో కలిసి మాట్లాడుతూ ఎరువుల విషయంలో రైతులను మోసం చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొందూ దొందేనని, రైతులకు ఎరువులు సరఫరా చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను గాలికి వదిలేసింది అన్నారు. రైతులు కోడి కూయకముందే ఎరువుల దుకాణం ముందు క్యూ కడుతున్నారు. ఒక్క బస్తా కోసం పడిగాపులు కాస్తున్నారు. ఒక చోట ఆధార్ కార్డులు, ఇంకో చోట పట్టాదార్ పాస్ బుక్కులు పెడుతూ ఎండలేదు, వానలేదు తెలంగాణ లో ఏ మూలకు వెళ్లినా ఇవే దృశ్యాలు కనిపిస్తున్నాయి. పదేళ్లలో ఎన్నడన్నా చూసినిమా ఇంతటి దైన్యం? అసమర్థ రేవంత్ సర్కారు ముందు చూపు కరువై అన్నదాతను అరిగోసలు పెడుతుంది అని అన్నారు.అందరి కడుపు నింపే అన్నదాతను పాద రక్షల పాల్జేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పాపం ఊరికే పోదు అని అన్నారు. అన్నదాతను అప్పుల పాలు చేసిన ప్రభుత్వాన్ని చూసాం కానీ "చెప్పుల" పాలు చేసిన చెత్త రికార్డ్ మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు.అలాగే వ్యవసాయ మంత్రి రవాణా శాఖ మంత్రులు రైతులను హేళన చేయడం శోచనీయం. వెంటనే వారి మాటలు విరమించుకుని తెలంగాణ రైతంగానికి క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. రైతులకు సకాలంలో సరిపడా ఎరువులు అందజేయకపోతే మరో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ధర్నా వలన ట్రాఫిక్ జామ్ అవడం తో ఎస్సై సాయికృష్ణ తన సిబ్బందితో కలిసి ధర్నా విరమింప జేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మండలం అధ్యక్షులు మామిడి అంజయ్య, రైతు బంధు సమితి మాజీ మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి, మాజీ వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు పెసరి రాజేశం, ఆర్గనైజింగ్ కార్యదర్శి ముక్కెర సదానందం, మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా, ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, యువజన విభాగం అధ్యక్షులు తాటికొండ సందీప్ రెడ్డి, ఒంటెల కిషన్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు కృష్ణమాచారి, మాజీ సర్పంచ్లు బెజ్జంకి లక్ష్మణ్, ముప్పిడి నర్సింహా రెడ్డి, సన్నీళ్ల వెంకటేశం,మాజీ ఎంపిటిసి మిట్టపెల్లి మల్లేశం, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు శ్యామకూర సంపత్ రెడ్డి, గీట్ల తిరుపతి రెడ్డి, పిల్లి వేణు,కత్తుల రమేష్, బిల్లా వెంకట్ రెడ్డి, బోయిని రమేష్,సిరాజ్ పాషా,తోడేటి శ్రీనివాస్, బుర్ర తిరుపతి, నారాయణ,రైతు సంఘం అధ్యక్షులు కొమ్మెర భూపతి రెడ్డి, నాయకులు శరవంద రెడ్డి,మహంకాళి కొమురయ్య, గౌరీ శంకర్, మహేందర్ రెడ్డి, సారంగపాణి, సదానందం,సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

### -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు23, ప్రభాతవార్త:





స్తెప్టెంబర్ 4న వేములవాడలో.. 6న సిరిసిల్లలో వినాయక నిమజ్జనానికి పకడ్బందీగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జనం, మిలాద్ ఉన్ నబి పండుగల సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పీస్ కమిటి సమావేశాన్ని ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సెప్టెంబర్ 5న మిలాద్ ఉన్ నబి పండుగ, ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జనం కార్యక్రమాలు సిరిసిల్ల జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబర్ 4న వేములవాడలో, సెప్టెంబర్ 6న సిరిసిల్లలో వినాయక నిమజ్జనం జరగాలని, దానికి తగిన విధంగా రెవెన్యూ,, నీటిపారుదల, పోలీస్ ఫిషరీస్ , ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గణేష్ మండపాలకు నిమజ్జనం రోజు విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఎటువంటి కోతలు లేకుండా కొనసాగాలని, నిమజ్జనం పాయింట్లు వద్ద పవర్ జనరేటర్ లను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని, గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాల్లో గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో 3 చొప్పున క్రేన్లు, 10 మంది చోప్పున గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని అన్నారు. నిమజ్జనం వద్ద అగ్ని ప్రమాదాలను నివారించేందుకు సిరిసిల్ల పట్టణంలో 1, వేములవాడ పట్టణంలో 1 అగ్నిమాపక వాహనం, ఇతర ప్రాంతాలకు టూ వీలర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. నిమజ్జనం జరిగే రోజు లిక్కర్ షాప్ మూసి వేయాలని అన్నారు. గణేష్ నిమజ్జనం పాయింట్ల వద్ద పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని, బృందాలను అందు బాటులో పెట్టుకోవాలని , త్రాగునీటి సరఫరా, లైటింగ్, బ్యారికేడ్ల ఏర్పాటు, మొబైల్ టాయిలెట్ వంటి సదుపాయాలను కల్పించాలని అన్నారు.వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణా శాఖ అధికారి సర్టిఫై చేయాలని, ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. వినాయక మండపాల వద్ద సరైన లైటింగ్ సౌకర్యం కల్పించాలని పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వినాయక నిమజ్జనానికి అనువైన ప్రాంతాలను పంచాయతీ కార్యదర్శులు ఇతర సిబ్బంది సహకారంతో గుర్తిం చాలని కలెక్టర్ పంచాయతీ అధికారిని ఆదేశించారు. నిమజ్జనం ఏర్పాట్లు పకడ్బందీగా జరగాలని కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా అందరూ సహకరించి పండుగ వాతావరణంలో గణేష్ ఉత్స వాలను, మిద్ ఉల్ నబీ పండుగ నిర్వహించేలా చూడాలని కలెక్టర్ అన్నారు.ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబి, గణేష్ నిమజ్జనం కలిసి వస్తున్న నేపథ్యంలో మతసామరస్యం దెబ్బతినకుండా పకడ్బందీ భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ సమా వేశంలో ముస్లిం మత పెద్దలు ఉత్సవ కమిటీ సభ్యులు సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో పరుగులు పెడుతున్న వేములవాడ

- రోడ్డు వెడల్పులో స్థలాలు కోల్పోయిన నిర్వాసితుల త్యాగం మరువలేనిది
- అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కండి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.



రాజన్న ఆలయంతోపాటు వేములవాడ పట్టణం అభివృద్ధి పరుగులు పెడుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న వేములవాడ రోడ్డు వెడల్పు పనులు ఆదివారం 6 కోట్లతో ప్రారంభం కానున్నాయని తెలిపారు. రోడ్డు వెడల్పులో స్థలాలు కోల్పోయిన నిర్వాసితుల త్యాగం మరువలేనిదని, వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తుందని, వారికి ఇప్పటికే 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించడం జరిగిందని తెలిపారు. మూలవాగులో గుడి చెరువులో మురికి నీరు కలవకుండా సుమారు 9 కోట్లతో ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తామని, రాజన్న భక్తులు, ప్రజలు వేములవాడ పట్టణంలో దిగగానే ఒక ఆహ్లాదకరమైన వాతావరణం వారికి కనిపించేలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. వేములవాడ పట్టణ పరిధిలో అడుగు స్థలం లేని సుమారు 144 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని, త్వరలోనే మిగతా వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో కాగితాలకు అభివృద్ధి పరిమితం కాకుండా క్షేత్ర స్థాయిలో పనులు ప్రారంభం చేయడం జరుగుతుందని తెలిపారు. వేములవాడ పట్టణ, రాజన్న ఆలయ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.

## క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఈశాఫౌండేషన్‌కు అభినందనలు

### అదనపు కలెక్టర్ బిఎస్ లత
### అట్టహాసంగా ఈశా గ్రామోత్సవం వేడుకలు

ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులుజగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:గ్రామీణ క్రీడాకారులకు క్రీడలలో ప్రావీణ్యం కల్పించడం అభినందనీయమని అదనపు కలెక్టర్ బిఎస్ లత పేర్కొన్నారుజగిత్యాల పట్టణంలోని మినీ స్టేడియంలో శనివారం నాడు 17వ ఈశా గ్రామోత్సవం వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు.ఈశా ఫౌండేషన్ నిర్వహించిన ఈ క్రీడా పోటిల్లో పురుషుల వాలీబాల్‌లో 40 జట్లు, మహిళల త్రోబాల్‌లో 18 జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్సి లతా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు ఈశా ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఈశా గ్రామోత్సవం వంటి గ్రామీణ క్రీడా ఉత్సవాలలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. యువత, కిశోరులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడల్లో ఉత్సాహంతో పాల్గొనాలని బిఎస్ లతా పిలుపునిచ్చారు. యోగా ప్రాధాన్యతను, దాని సాంస్కృతిక విలువలతో అనుబంధాన్ని ప్రస్తావిస్తూ, ఆచరించడం ద్వారా వ్యక్తులను, సమాజాన్ని మారుస్తుందని వివరించారు. 2004లో సద్గురు ప్రారంభించిన ఈశా గ్రామోత్సవం, గ్రామీణ భారతదేశ స్ఫూర్తిని పునరుజ్జీవింపజేయడానికి ఉద్దేశించినదని ఈశా ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో 22 జిల్లాలలో ఈ పోటీలు నిర్వహించబడతాయని నిర్వహకులు తెలిపారు. ఆగస్టు 15 నుండి సెప్టెంబర్ 21 వరకు క్లస్టర్(జిల్లా స్థాయి), డివిజనల్(రాష్ట్ర స్థాయి), ఫైనల్(దక్షిణ భారత దేశ రాష్ట్రాల పోటీ)3 దశల్లో మ్యాచ్‌లు నిర్వహించబడతాయని వెల్లడించారు. ప్రతీ స్థాయిలో మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లకు మెరిట్ సర్టిఫికెట్, నగదు బహుమానం ఉంటుందని తెలిపారు.సద్గురు ఇంకా వేలాది మంది సమక్షంలో ఫైనల్ ఈవెంట్ ఈ ఏడాది సెప్టెంబర్ 21న ఈశా యోగా సెంటర్, కోయంబత్తూరులోని ఆదియోగి వద్ద జరగనుందని పేర్కొన్నారు. విజేత జట్లకు ఈశా రిజువినేషన్ ట్రోఫీ ఇంకా నగదు బహుమతులు వాలీబాల్ (పురుషులు)రూ. 5 లక్షలు, త్రోబాల్ (మహిళలు): రూ. 5 లక్షలు. మొత్తంగా కోటి రూపాయలకు పైగా నగదు బహుమతులు ఉంటాయని తెలిపారు.



## పర్యావరణ హితమైన మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి

*సిరిసిల్ల బ్యూరో,ఆగష్టు 23, ప్రభాతవా*

ర్యావరణ హితమైన మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి ఆధ్వర్యంలో మట్టి గణపతులపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు.పర్యావరణ సంరక్షణ కోసం జిల్లాలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి ఆధ్వర్యంలో 2,000 మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా ఇట్టి విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఆది దేవుడైన వినాయకుడిని మట్టితో తయారు చేసి పూజించటం ద్వారా సత్ఫలితాలు లభిస్తాయని, మన ఆకాంక్షలు



నెరవేరుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్లాస్టర్ అఫ్ ప్యారీస్ కు బదులుగా మట్టి విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణ సంరక్షణ జరుగుతుందని, మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అసిస్టెంట్ సైంటిస్ట్ జ్యోతి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, రాంచందర్, తహశీల్దార్ ఫారూక్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్కాలర్షిప్ ,రియంబర్స్మెంట్ విడుదల చేయకపోతే ఉద్యమాలు

*సిరిసిల్ల బ్యూరో,*

,రియంబర్స్మెంట్ విడుదల చేయకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ హెచ్చరించారు.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఫీజు దీక్ష నిర్వహించడం జరిగింది.ఈ ఫీజు దీక్ష ను ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శులు మల్లారపు అరుణ్ కుమార్, ఎర్రవెల్లి నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారుఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 8158 వేల కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయని వాటిని విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు




పడుతున్నారని తెలిపారు. ఉన్నత చదువుల కోసం వెళ్లాలంటే ప్రైవేటు యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు డబ్బులు కట్టలేక మధ్యలోనే చదువులు ఆపేసే పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటని ప్రభుత్వ విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు.

## కమ్యూనిస్టు దిగ్గజం సురవరం మరణం తీరని లోటు

*భువనగిరి రూరల్ ఆగస్టు 23 ప్రభాతవార్త*



:సిపిఐ అగ్ర నాయకులు, జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో కీలక పాత్ర పోషించిన సురవరం సుధాకరరెడ్డి మరణం యావత్ భారత దేశ ప్రజానీకానికి తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు.శనివారం సుధాకర్ రెడ్డి మరణం పట్ల సీపీఐ కార్యాలయ ఆవరణలో, జిల్లా కేంద్రంలోని వినాయక చౌరస్తాలో సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు ముగిసిన కొద్ది నిమిషాలకే తమ ఆత్మీయ నేత సురవరం మరణించిన వార్త సిపిఐ నాయకులు, పార్టీ శ్రేణులకు తీవ్ర దిగ్భ్రాంతిని మిగిల్చిందని అన్నారు. 1942, మార్చి 25న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కాన్రేవ్పల్లిలో జన్మించిన ఆయన జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీలో ఉంటూ దేశవ్యాప్త విద్యార్థి, యువజన ఉద్యమాల వ్యాప్తికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. సురవరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సీపీఐ పార్టీ తరపున తెలియజేస్తున్నామన్నారు.ఈ నివాళి కార్యక్రమంలో సీపీఐ సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ, చెడే చంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, ఎండీ ఇమ్రాన్, ఏశాల అశోక్, బిఎస్పి రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, సిపిఐ మండల కార్యదర్శులు గాదెగాని మాణిక్యం, కల్లేపల్లి మహేందర్, దాసరి లక్ష్మయ్య, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శులు కూరెళ్ల మచ్చగిరి, గనబోయిన వెంకటేష్, కార్యవర్గ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎయిమ్స్ లో స్థానికులకే ఉద్యోగాలు కల్పించాలి

*బీబీనగర్, ఆగస్టు 23 ప్రభాతవార్త:*

బీబీనగర్ ఎయిమ్స్ లో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని ఈనెల 25వ తేదీన శాంతియుత నిరసన దీక్ష చేపట్టనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పిట్టల అశోక్ అన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీ గోలి సంతోష రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద గల గాంధీ విగ్రహానికి పూలమాలవేసి దీక్షకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఎయిమ్స్ ఏర్పాటు కొరకు భూములు త్యాగాలు చేసి, గాలి నీటి కాలుష్యాన్ని భరిస్తున్న బీబీనగర్ వాసులకు ఉద్యోగాలు దక్కాల్సిన అవసరం ఉందని అన్నారు . ఎయిమ్స్ కాంట్రాక్టర్లు దొంగ చాటున ఇతర ప్రాంతాల వారికి ఉద్యోగాలు అమ్ముకుంటున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ తరఫున ఇంటింటికి కరపత్రం పంపిణీ చేస్తామని, ప్రజలకు వివరించి దీనిపై ప్రత్యక్ష పోరాటం చేస్తామని అన్నారు. కేంద్రం,రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి పార్టీలు ఈ సమస్యను పట్టించుకోకపోవడం దారుణమని ఈ సందర్భంగా తెలియజేశారు. సోమవారం రోజు ఎయిమ్స్ గేటు ముందు జరిగే దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లగారి శ్రీనివాస్, అమృతం శివకుమార్, దేవరకొండ శ్రీనివాస్, దవాడి బాలయ్య, పంజాల మహేష్ గౌడ్, దేవరుప్పుల పృథ్వీరాజ్,పొట్ట శ్రీనివాస్, పొట్ట రాజు, కుశంగల మురళి, పేరబోయిన నరేష్, వంగరి పరాంశం , బోయిన కృష్ణ, మిట్టు, మహమ్మద్ జానీ పాషా, ముతోజు అశోక్ చారి, మర్రి శ్రీకాంత్, రాంపల్లి కుమార్ పాండురంగ చారి, ఉడుత మహేష్, గోరుకొండ శివ, వేముల శ్రీకాంత్, ఎండి ఫసివుద్దీన్ , ఆకుల సాయి జడ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీ డబ్బులు చెల్లించాలి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



ఉపాధి హామీ కూలీ డబ్బులు చెల్లించాలని గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ ఉపాధి హామీ కూలీలు శనివారం ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే కానీ కడుపునిండని తమ కుటుంబాలకు మూడు నెలల పైబడిగా ఉపాధి కూలీ డబ్బులు అందడం లేదని అన్నారు. ఒక్కొక్కరికి పదివేల నుండి 18 వేల రూపాయల వరకు కూలీ డబ్బులు రావాల్సిందని తెలిపారు. కూలి డబ్బులు చెల్లించాలని ఏపీఓ కు వినతి పత్రం అందజేసిన ఇప్పటివరకు డబ్బులు అందలేదని వాపోయారు. కూలి డబ్బులపై ఆధారపడి జీవిస్తున్న కూలీలకు తక్షణం డబ్బులు చెల్లించి నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని మాజీ వార్డు సభ్యుడు బండ రమేష్ కోరారు.

## రోడ్డు బాగు చేయాలని విద్యార్థుల ధర్నా

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



ఆదర్శ పాఠశాలకు వెళ్లే దారి బాగు చేయాలనీ శనివారం విద్యార్థులు ధర్నా,రాస్తారోకో చేశారు.మండలములోని రహీంఖాన్ పేట గ్రామ శివారులో నున్న ఆదర్శ పాఠశాలకు వెళ్లాలంటే రోజు నరకం కనబడుతుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల కు మద్దతుగా ఏబివిపి నాయకులు నిలిచారు. స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఇల్లంతకుంట నుండి వయా అనంతారం మీదుగా రహీం ఖాన్ పేట వరకు అంతే కాకుండా వెల్జి పూర్, ఓబులాపూర్ వల్లంపట్ల రోడ్లు నరక కూపాలుగా మారాయని తెలిపారు.విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని సూచించారు.

## ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం 18 వేలు అందించాలి

*సిరిసిల్ల బ్యూరో, బ్యూరో*

ఆశ వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం 18 వేలు అందించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ ల సమస్యలను ప్రభుత్వం , అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడంలో భాగంగా ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 25 వ తేదీన అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు ధర్నా కార్యక్రమాలు నిర్వహించి సెప్టెంబర్ 1 న చలో హైదరాబాద్ వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో జిల్లాలోని ఆశ వర్కర్లందరూ పాల్గొంటారని తెలిపారు. శనివారం సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా డి ఎం హెచ్ ఓ ఆఫీసులో ఎ ఓ శ్రీనివాస్ లెటర్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి , నక్క దేవదాస్ తదితరులు పాల్గొన్నారు

## రుద్రవెల్లి నూతన బ్రిడ్జి నిర్మాణాలను పూర్తి చేయాలి

*బీబీనగర్, ఆగస్టు 23 ప్రభాతవార్త:*

రుద్రవెల్లి నూతన బ్రిడ్జి నిర్మాణాలను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బీబీనగర్ మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, బూత్ అధ్యక్షులు కాటం మైసయ్య ఆధ్వర్యంలో శనివారం రుద్రవెల్లి బ్రిడ్జి వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ బీబీనగర్ భూదాన్ పోచంపల్లి మార్గమధ్యలో గల రుద్రవెల్లి గ్రామం వద్ద రాకపోకలకు ప్రజలు ప్రాణాల అరచేతిలో పెట్టుకొని ప్రయాణం సాగిస్తున్నారని అన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను మరిచారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు చారి, యాస బాలకృష్ణ రెడ్డి, శ్రీకాంత్ మండల యువ మోర్చా ఉపాధ్యక్షులు కసగొని వంశీ గౌడ్, ఉపాధ్యక్షుడు కోతి ప్రదీప్ గౌడ్, బూతు అధ్యక్షులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## 18 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

బిజెపి తోనే సుస్థిర పాలన సాధ్యం మానకొండూర్ లో బిజెపి ముఖ్య నాయకుల సమావేశం

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు మండల కేంద్రంలో శనివారం బిజెపి మండల అధ్యక్షులు కంది రాజి రెడ్డి అధ్యక్షతన బిజెపి మండల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు 420 అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన విస్మరించిందని విమర్శించారు. 18 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైం దన్నారు. ప్రజలందరూ బిజెపి వైపే ఉన్నారని, స్థానిక ఎన్నికల్లో బిజెపి అభ్య ర్థులు విజయ ఢంఖా మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సందర్భంగా బిజెపిజిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరా చారి మాట్లాడుతూ ఈనెల 26న బండి సంజయ్ కుమార్ మోడీ కానుక విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యకర్తలు, ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు అప్పని తిరుపతి, నాయకులు బొంగోని శ్రీనివాస్‌గౌడ్, రాపాక ప్రవీణ్, మియా పురం లక్ష్మణాచారి, గాడిచర్ల భూమయ్య, భాషబోయిన ప్రదీప్ యాదవ్, ఆవుదరి విజయ, బుద్దుల తిరుపతి, తిక్క దేవేందర్, జంగిలి రాకేష్, రాజగోపా ల్ రెడ్డి, పిన్నింటి రాజేందర్ రెడ్డి, బుర్ర సత్యనారాయణ, వరప్రసాద్, కొండ్ర సురేష్ కుమార్, గంగాదేవి శ్రీనివాస్, జిల్లేల మల్లేష్‌యాదవ్, పోచంపల్లి శ్రీనివాస్, సంఘసాని నరసింహారెడ్డి, ఆరెపల్లి సునంద్ కుమార్, ముద్దసాని కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మనపల్లి లో వెలగని హైమాక్స్ లైట్స్

ప్రభుత్వ ప్రజా సొమ్ము జేబుల్లో వేసుకున్న వైనం

చిగురుమామిడి, ప్రభాతవార్త:



చిగురుమామిడి మండలం లోని బొమ్మనపల్లి గ్రామం లో ప్రభుత్వ ప్రజా సొమ్ము లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్లు వెలగడం లేదంటూ గ్రామస్తులు ప్రభాతవార్త తో తెలిపి గోడువెళ్ల బోసుకుం టున్నారు. నాసిరకం, నాణ్యత లేని, బిల్లుల్లో మాత్రం ఖరీదైన లెక్కలు వేసుకొని అప్పటి అధికారుల అండదండలతో మండల ఉన్నత ప్రజాప్రతినిధి సహకారం తో బిల్లులు చేయించుకొని జేబుల్లో వేసుకు న్నారు. కానీ భవిష్యత్తు లో ఈ హైమాక్స్ లైట్లు వెలుగుతాయా లేదా వారికి అవసరం లేదు. లైట్లు కూడా ఉండే రీతిలో కూడా లేవు. ఒక్కో లైట్ సెట్టు లో చుట్టు నాలుగు లేదా ఆరు లైట్లు వెలగాల్సి ఉండగా ప్రస్తుతం ఒక్కటి కూడా దిక్కు లేదు. గత పాలకులు ప్రజా సొమ్ము అందినకాడికి దండుకొని అప్పనంగా వదిలి వేశారు అనటానికి వెలగని ఈ హైమాక్స్ లైటే ఉదాహరణ గా చెప్పుకోవచ్చు. చీకట్లో ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే లైట్లు మరమ్మత్తు చేయించి వెలిగేలా చూడాలని స్పెషల్ ఆఫీసర్, పంచాయితీ కార్యదర్శి ని గ్రామస్తులు కోరుతున్నారు.

## మానకొండూర్ లో ఈ నెల 26న విద్యార్థులకు సైకిల్ల పంపిణీ

ఏర్పాట్లను పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 26న కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు మోడీ కానుకగా పంపిణీ చేయనున్న సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాట్లను శనివారం బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే సరస్వతీ పుత్రులందరికీ , విద్యార్థినీ, విద్యార్థులకు మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. అందులో భాగంగానే మానకొండూరు నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను ఈనెల 26న పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థినీ విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా సైకిళ్లను పంపిణీ చేస్తారని తెలిపారు. ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ కానుక పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు.. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 20 వేల సైకిలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థులకు అందజేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి , బీజేపీ జిల్లా ప్రధాన కర్యదర్శి మాడ వెంకట్ రెడ్డి ,పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి , రంగు భాస్కరాచారి, దండు కొమురన్న, బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పండగలు శాంతియుతంగా జరుపుకోవాలి

పీస్ కమిటీ సభ్యులతో సిపి గౌస్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



పండగలు శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని హిందూ ముస్లిం ఐక్యతకు కరీంనగర్ మారుపేరుగా నిలవాలని సిపి గౌస్ ఆలం పేర్కొన్నారు. శనివారం కమిషనరేట్ కేంద్రంలో మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా నగరంలోని మర్కజీ మిలాద్ కమిటీ, సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ, మదరసా అన్వార్ ఉల్ ఉలూమ్ కమిటీల పెద్దలతో పోలీసు కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపి మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని కమిటీ సభ్యులను కోరారు. పండుగలకు అవసరమైన అన్ని భద్రతా ఏర్పాట్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా పది రోజుల పాటు నిర్వహించే జల్సాలు, చివరి రోజు జరిగే జులూస్ శాంతియుతంగా జరగాలని ఆయన సూచించారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా సాధారణ షరతులతో కూడిన అనుమతి ఇస్తున్నామని పేర్కొన్నారు. శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని కమిటీ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ ఏసీపీ వెంకటస్వామి యాదగిరిస్వామి , ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి , జాన్ రెడ్డి , ఎస్సై భాస్కర్ రెడ్డి లు మిలాద్ ఉన్ నబీ కమిటీల సభ్యులు పాల్గొన్నారు .

## వివాద స్థలాల్లో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసుకోవద్దు

శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి

పెద్దపల్లి డిసిపి పుల్ల కరుణాకర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



వివాద స్థలాల్లో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేయవద్దని పెద్దపల్లి డిసిపి పుల్ల కరుణాకర్ సూచించారు. గణేష్ నవరాత్రు త్సవాల్లో భాగంగా మండపాల నిర్వాహకులు తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై వివరిం చారు. వినాయక మండప నిర్వాహకులు పోలీ సులకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆన్‌లైన్ ద్వారా వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద నాణ్యమైన ఎలక్ట్రిక ల్ వైర్స్‌ను వాడాలని సూచించారు. అగ్ని ప్రమాద నిరోధక చర్యలు పక్కాగా అమలు చేయాలని, మండపాల వద్ద సరైన పార్కింగ్ సదుపాయిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది కలిగే విధంగా రోడ్లపై వినాయక మండపాల ఏర్పాటు చేయకూడదని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో మండపాల నుండి బయటికి వెళ్లే మార్గాలను స్పష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. అధిక శబ్దం కలిగించే సౌండ్ సిస్టమ్స్, డీజేల వినియోగం పూర్తిగా నిషేధించాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, వాలంటీర్లను నియమించి, వారిని పోలీసులతో సమన్వయం కలిగి ఉండేలా చూడాలన్నారు. వినాయక విగ్రహాల నిమజ్జనం క్రమబద్ధంగా జరిగేలా ప్రత్యేక మార్గదర్శకాలు పాటించాలని, భక్తుల దర్శనానికి ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలీసులూ, నిర్వాహకులూ పరస్పర సహకారంతో కలిసి పని చేయాలని సూచించారు. ఉత్సవాల సమయంలో ఎటువంటి మతసంబంధ విభేదాలు రాకుండా సోదరభావంతో శాంతియుత వాతావర ణంలో అన్ని పండగలు జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ పోలీసు శాఖ వారికి సహకరించాలని అన్నారు.

## ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి కార్మికుల సంక్షేమం, హక్కులు, సంస్థ అభివృద్ధికి సంబంధి చిన పలు కీలక అంశాలపై సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్, డైరెక్టర్ గౌతం పోట్రును హైదరాబాద్ సింగరేణి భవన్‌లో శనివారం ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కలిసి వినతి సమర్పించారు. రాబోయే దసరా పండుగను దృష్టిలో ఉంచుకొని, కార్మికులకు 35శాతం లాభాల వాటాను పండగకు 20 రోజుల ముందుగా ప్రకటించి, చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మరో 9 సమస్యలపై వినతిలో పేర్కొన్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం వెంటనే జెసిసి సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.నరసింహ రెడ్డి, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## టిబి రహిత గ్రామాలే ప్రభుత్వ లక్ష్యం

జిల్లా అధికారి శ్రీనివాస్

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం టీబీ రహిత భారత్‌లో భాగంగా గ్రామాలను టిబి రహితంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని టీబీ అలర్ట్ ఇండియా జిల్లా అధికారు శ్రీనివాస్ తెలిపారు ఓదెల మండలంలో టిబి చాంపియన్లతో సమావేశమై ఏప్రిల్, జూలై కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు క్షయవ్యాధి నివారణకు అవసరమైన మందులు ఉచితంగా లభిస్తున్నాయని రెండు వారాలకుపైగా దగ్గు లేదా సాయంత్రం జ్వరం వంటి లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రాథమిక దశలో గుర్తిస్తే క్షయవ్యాధి పూర్తిగా నయం అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు సాహెబాజ్ ఖాన్, వైద్య సిబ్బంది, చాంపియన్లు పాల్గొన్నారు.

## కృష్ణవేణి విద్యార్థులచే అవగాహన ర్యాలీ

గోదావరిఖని, ప్రభాతవార్త:



లీడ్ ఎస్ఎల్ఎం ప్రోగ్రాంలో భాగంగా పిల్లలు పాఠశాలలో నేర్చుకున్న విషయాలను సమాజంలో ప్రజలకు తెలియజేసేలా గోదావరిఖని మార్కండేయకాలనీలోని కృష్ణవేణి హైస్కూల్ విద్యార్థులచే శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. వర్షాకాలంలో వచ్చే రోగాలు, దోమ కాటు వల్ల వచ్చే వ్యాధుల నుంచి పరిష్కార మార్గాలను తెలియజేసేలా ఈ ర్యాలీలో ప్రదర్శనలు ఇచ్చారు. విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మక శక్తి బయటకు వస్తుందని, పరిసరాలపై అవగాహన పెరుగుతుందని తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం.పూజ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫీజు దీక్షను శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం.పూజ హాజరై ప్రారంభించారు. ఈ దీక్షకు సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ జి.జ్యోతి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లేపల్లి అశోక్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి సీపెల్లి రవీందర్, ఎఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిరాం ఆజాద్ ఈ కార్యక్రమానికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం.పూజ, పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్, జిల్లాల ప్రశాంత్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి



రెండు సంవత్సరాల కాలం అవుతున్నప్పటికీ కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి ఒక విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. తక్షణమే విద్యార్థులకు రావాల్సినటువంటి స్కాలర్షిప్ ఫీజు, రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని,పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లను ఇవ్వాలని అన్నారు. అనంతరం రాష్ట్రఅధ్యక్ష కార్యదర్శులు శనగరపు రజనీకాంత్, తాళ్ల నాగరాజు ఫీజు దీక్షలను విరమించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బండెల రాజ్‌కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లాసహాయ కార్యదర్శి మామిడిపల్లి అరవింద్, జిల్లా కమిటీసభ్యులు అర్కకొండ ఆదిత్య, నాయకులు అభి, రాజశేఖర్, ఐశ్వర్య, అక్షయ, శిరీష, అక్షిత సాత్విక తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అంతరిక్ష దినోత్సవం

జూలపల్లి, ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో శనివారం జూపిటర్ హైస్కూల్ లో జాతీయ అంతరిక్ష దినోత్స వం సందర్భంగా మోడల్ రాకెట్ లాంచర్ ని విద్యార్థులు తయారు చేసి గ్రామ పలు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కుమార స్వామి మాట్లాడుతూ 23 ఆగస్టు 2023 రోజున మన శాస్త్రవేత్తలు తయారుచేసిన చంద్రయాన్ 3 చంద్రమండలంపై దిగడం జరిగింది. ఈ అద్భుత విజయానికి చిహ్నంగా ప్రతి సంవత్సరం ఈ రోజు జాతీయ అంతరిక్ష దినోత్స వంగా జరుపుకుంటున్నాము. ఈ రోజు



రెండవ అంతరిక్ష దినోత్స వంగా జరుపు కోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 24న వరంగల్ బహిరంగ సభ జయప్రదం చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఆపరేషన్ కగార్‌పై ఈ నెల 24న వరంగల్‌లో బహిరంగ సభ జరుగనుం దని, సభను మేధావులు, బుద్ధి జీవులు, సంఘాల నాయకులు, విద్యార్థులు, జర్నలిస్టులు ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమన్వయకర్త ముడిమడుగుల మల్లన్న, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్వల్ దుర్గం నగేష్, పౌర హక్కుల సంఘం నాయకులు వినోద్, రత్నకుమార్ కోరారు. శనివారం రామగుండం కార్పొరేషన్ న్యూ పోరాటపల్లిలో ఆదివాసి సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు సోయం జనార్దన్ అధ్యక్షతన ఆపరేషన్ కగార్‌పై ముద్రించిన వరంగల్ సభ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్య భారతంలో అటవీ సంపదను కాపాడుతున్న ఆదివాసీలను ఆపరేషన్ కగార్ పేరుతో



చంపేయడం దారుణమన్నారు. ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే విధం గా కేంద్రం వ్యవహరిస్తున్న తీరు అమానుషమన్నారు. మావోయిస్టుల ఏరివేత పేరుతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలని అన్నారు. ఆదివాసీల జీవించే హక్కును హరిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేందుకు ప్రజలు ప్రజా సంఘాల నాయకులు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్రం చంద్రయ్య, ఆత్రం భూమయ్య, రమేష్, హరీష్ , నరసయ్య, చిట్టెం చీకటయ్య, పెద్దులు, భీమన్న, స్వామి, కుమార స్వామి, అనసూర్య, ఆత్రం నాగేష్, శంకర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్


పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఈ నెల 29న ఉదయం 11 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరు కావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న 2 సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ (1 గైనకాలజిస్ట్, 1 ఆర్థోపెడిక్స్) మంథని సామాజిక ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న 1 గైనకాలజిస్ట్ పోస్టు, సుల్తానాబాద్‌లో ఖాళీగా ఉన్న 1 పిడియాట్రిషియన్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఆగస్టు 29న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటాతోపాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయల వేతనం ఉంటుందని, ఇతర వివరాలకు 8499061999, 9491481481 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పెద్దపల్లి ఆర్టీఓ కార్యాలయంలో విజిలెన్స్ దాడులు

ఏజంట్లను విచారించిన విజిలెన్స్ అధికారులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి ఆర్టీఓ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు మెరుపుదాడులు చేశారు. అధికారులతో కుమ్మక్కై ఏజంట్లు అక్రమ కార్యకలాపాలకు పాల్పడు తున్నారన్న ఆరోపణలతో శనివారం ఈ దాడులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆరుగురు ఏజంట్లను విజిలెన్స్ అధికారులు విచారించారు. గత మూడు నెలల క్రితం ఇదే కార్యాలయంపై ఏసిబి అధికారులు దాడులు నిర్వహిం చారు. అయినప్పటికీ అక్రమాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణలతో ఈ దాడులు జరిగాయి. ఏజెంట్ల నుంచి ఆర్టీవో అధికారులు లంచాలు లేదా ఇతర ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్నారా లేదా అనే కోణంలో విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టారు. కార్యాలయంలోని రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించారు. విచారణ అనంతరం అధికారులు సేకరించిన సమాచారం, ఆధారాలతో కూడిన ఒక సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించడానికి సిద్ధమవుతున్నారు. ఈ నివేదిక ఆధారంగా అక్రమాలకు పాల్పడిన అధికారులపై తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

## రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయం ముందు ధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త:




సిపిఐఎంఎల్ ప్రజా పంథా రామగుండం నగరపాలక సంస్థ కార్యాల యం ముందు ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం నగర ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీకి వినతి అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ ప్రజాపంథా పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, ఉమ్మడి జిల్లా కమిటీ నాయకులు ఈసంపల్లి రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగాపారిశుధ్య పనుల నిర్వహణలో ప్రభుత్వం విఫలం అవడం వల్ల దోమలు ఈగలు విపరీతంగా పెరిగి ప్రజలు జ్వరాలు సోకి తీవ్ర ఇబ్బంది లకు గురైప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. రామగుండం కార్పొ రేషన్ వ్యాప్తంగా జనాభా పెరుగుదల దృష్ట్యా కార్మికుల సంఖ్యను పెంచి గ్రామాల్లోపారిశుధ్య పనుల వేగవంతం పై దృష్టి సారించాలన్నారు. రామగుండం కార్పొరేషన్ వ్యాప్తంగా ఉన్నటువంటి హెల్త్ సెంటర్లలో 24 గంటలు ప్రత్యేక వైద్య చికిత్సలు జరిగేలా, వైద్యులు సిబ్బంది అందుబా టులో ఉండేలా మలేరియా, డెంగ్యూ, అంటు వ్యాధులు ప్రబలకుండా చికిత్సలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ఆరోగ్యం పై అశ్రద్ధ వహిస్తున్నటువంటి అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అప్రమత్తంగా వ్యవహరించాలని శానిటేషన్ వర్క్ ముమ్మారం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుల్లూరి నాగభూషణం, గుడూరి వైకుంఠం, కలువల రాయమల్లు, ఇసుగాల రాజేశ్వర్, చిలుక రాజు ఇరికిల్ల శ్రీనివాస్, ఊడిగమ్మ, స్వరూప, స్పందన, రమ, దేవమ్మ, పాల్గొన్నారు.

## కాబోయే చైర్మన్ చీకట్ల మొండయ్యకు, డైరెక్టర్లకు ఘన సన్మానం

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలం పొత్కపల్లి గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేకంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ మల్లికార్జున దేవస్థానం కాబోయే చైర్మన్ చీకట్ల మొండయ్య ను డైరెక్టర్లు కట్కూరి సమ్మిరెడ్డి, ఇరవేణి రవి ని పద్మశాలి సంఘం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, మొండయ్య ఎన్నిక స్థానిక ప్రజలకు గర్వకారణమని, ఆయన పదవిలో ఉండగా దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తారనే విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మొండయ్య మాట్లాడుతూ తాను చేపట్టిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి ఆలయం అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కోసం కృషి చేస్తానని తెలిపారు ఆలయం అభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటించి, సమాజం నుండి వచ్చే సూచనలను గౌరవిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు దబ్బేట మల్లేశం, యువజన సంఘం అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీనివాస్, గుడ్ల సదానందం, మామిడాల రవీందర్, దెబ్బట కుమార్, బూర రవీందర్, మామిడాల కేదారి, ఇరుకుల్ల వీరేశం తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీలో రాష్ట్ర అవార్డు అందుకున్న ఇరుకుల్ల వీరేశం కు ఘన సన్మానం

ఓదెల, ప్రభాతవార్త:



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఫోటో కాంపిటీషన్లో పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన ప్రతిభావంతుడు ఇరుకుల్ల వీరేశం రాష్ట్ర అవార్డు అందుకోవడం గర్వకారణమని పొత్కపల్లి పద్మశాలి సంఘం గర్వంగా ప్రకటించింది ఈ సందర్భంగా పొత్కపల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం ఇరుకుల్ల వీరేశంను ఘన సన్మానించినారు పద్మశాలి సంఘం అధ్యక్షులు దెబ్బట మల్లేశం మాట్లాడుతూ ఫోటోగ్రఫీ కళలో మన ప్రాంతానికి ఇరుకుల్ల వీరేశం ఎంతో పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారని ఆయన సాధించిన విజయాలు యువతకు ఎంతో ఆదర్శం అని పేర్కొన్నారు అవార్డు సాధించిన ఇరుకుల వీరేశం మాట్లాడుతూ నా ప్రతిభను గుర్తించినందుకు, గౌరవించినందుకు సంఘానికి అలాగే మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపి ఇకపై ఇంకా మెరుగైన కృషి చేస్తాను అని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ మల్లికార్జున దేవస్థాన కాబోయే ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య, డైరెక్టర్లు కట్కూరి సమ్మిరెడ్డి, ఇరవేణి రవి, సంఘం అధ్యక్షులు దబ్బేట మల్లేశం, గుడ్ల సదానందం, మామిడాల రవీందర్, గుండ్లపల్లి శ్రీనివాస్, దెబ్బట కుమార్, బూర రవీందర్, మామిడాల కేదారి, తదితరులు పాల్గొన్నారు.